

దర్శనండి - తరించండి

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం

కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.

సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...

శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి

శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్

A/c No. 30178925930, IFSC No. SBIN0010105

మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States



CORPORATE COMMERCE™

College for Practical Exposure

MEC / CEC

B.Com / BBA

Coming soon @ Ameerpet

Beside Sarathi Studios



CA. China Masthan T

www.corporatecommerce.in

94188 66666



సంపుటి : 23 | సంచిక : 253 | ది. 14-12-2024 | విజయవాడ | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


# 2047 నాటికి ఏపీ నంబర్ వన్

- స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించిన సీఎం చంద్ర బాబు
- విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ - జాతికి, రాష్ట్ర ప్రజలకు అంకితం







**విజయవాడ,డిసెంబర్ 13 (వార్తాప్రభ) :** స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్‌ను సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. పది సూత్రాలు ఒక విజన్ పేరిట డాక్యుమెంట్ రూపొందించారు. జాతికి, రాష్ట్ర ప్రజలకు అంకితమంటూ విజన్ డాక్యుమెంట్‌పై సీఎం చంద్రబాబు సంతకం చేశారు. సీఎంతో పాటు విజన్ డాక్యుమెంట్‌పై ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ సంతకం చేశారు. స్వర్ణాంధ్ర 2047 విజన్‌ను 10 సూత్రాలతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమంలో వివిధ వర్గాల ప్రజలు తమ అభిప్రాయాలు పంచుకున్నారు. ఆక్వా ఉత్పత్తుల రవాణాలో ఇబ్బం దులు పరిష్కరించాలని ఆక్వా రైతులు కోరారు. మహిళా ఆర్థికాభివృద్ధికి ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటామని డ్వాక్రా మహిళ సుహాసిని తెలిపారు. 2047 నాటికి ఏపీ దేశంలోనే అగ్రస్థానంలో నిలవాలని ఇంటర్మీడియట్ విద్యార్థిని ఆకాంక్షించారు. విజన్ స్వర్ణాంధ్ర 2047పై ప్రభుత్వం ప్రత్యేక వీడియో విడుదల చేసింది. స్వచ్ఛాంధ్ర అంటే స్వచ్ఛమైన ఆలోచనలు ఉండాలంటూ స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ కార్యక్రమం స్టాల్స్ వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు ఛలోక్తులు విసిరారు. పరీక్షలకు ఎలా సిద్ధమవుతున్నారంటూ విద్యార్థులతో సీఎం ముచ్చటించారు. మహిళా రైతులతో ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ముఖాముఖి మాట్లాడారు. మహిళా ఆర్థికాభివృద్ధికి అందుతున్న తోడ్పాటుపై నేతలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. విజయవాడ మున్సిపల్ స్టేడియంలో స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, ఎస్పీలు, హెచ్ఓడీలు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భారీగా ప్రజలు తరలి వచ్చారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్?ను అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలిపేలా స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ రూపొందించారు. అందరికీ ఆరోగ్యం, సంపద, సంతోషం లక్ష్యంగా స్వర్ణాంధ్ర 2047 విజన్. ఉద్యోగ, ఉపాధి కల్పనతోపాటు రైతుల ఆదాయాన్ని పెంచుతూ, మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి చేసేలా స్వర్ణాంధ్ర విజన్ ఏర్పాటుకానుందని పలువురు తెలిపారు. పేదరిక నిర్మూలన, ఉపాధి కల్పన, నైపుణ్యం, మానవ వనరుల అభివృద్ధి, ఇంటింటికీ నీటి భద్రత, రైతు - వ్యవసాయ సాంకేతికత, ప్రపంచస్థాయి పంపిణీ వ్యవస్థ (లాజిస్టిక్స్), శక్తి మరియు ఇంధనాల వ్యయ నియంత్రణ, అన్ని రంగాలలో పరిపూర్ణ ఉత్పాదన, సమగ్ర విధానాలతో స్వచ్ఛాంధ్ర, అన్ని దశలలో సమగ్ర సాంకేతికత వంటి 10 సూత్రాలతో విజన్ 2047 రూపొందింది.

# బంగాళాఖాతంలో ఎల్లుండి మరో అల్పపీడనం

- దక్షిణ అండమాన్ సముద్రంగా మీదుగా రేపటికి ఉపరితల ఆవర్తనం
- ఇది మరింత బలపడి అల్పపీడనంగా మారుతుందన్న ఏపీఎస్డీఎంఏ
- ఈ నెల 16, 17 తేదీల్లో దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో వర్షాలు




**అమరావతి, డిసెంబర్ 13 (వార్తాప్రభ) :** బంగాళాఖాతంలో కొన్ని రోజుల కిందట ఏర్పడిన తీవ్ర అల్పపీడనం క్రమంగా బలహీనపడింది. ఇదిలా ఉంటే, బంగాళాఖాతంలో ఎల్లుండి (డిసెంబరు 15) మరో అల్పపీడనం ఏర్పడనుందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) వెల్లడించింది. దక్షిణ అండమాన్ సముద్రం మీదుగా రేపటికి ఉపరితల ఆవర్తనం విస్తరించే అవకాశం ఉందని, ఇది ఎల్లుండికి అల్పపీడనంగా బలపడుతుందని వివరించింది. ఇది అల్పపీడనంగా మారాక, తదుపరి 48 గంటల్లో పశ్చిమ-వాయవ్య దిశగా పయనిస్తూ తమిళనాడు తీరానికి చేరువగా వస్తుందని ఏపీఎస్డీఎంఏ తెలిపింది. అల్పపీడనం ప్రభావంతో ఈ నెల 16న నెల్లూరు, ప్రకాశం, రాయలసీమ జిల్లాల్లో కొన్నిచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ నెల 17న కోస్తా, రాయలసీమలో చాలా చోట్ల మోస్తరు వర్షాలు కురుస్తాయని, అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. వర్షాల నేపథ్యంలో, రైతులు వ్యవసాయ పనుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీఎస్డీఎంఏ సూచించింది.

# ప్రత్యేక సహాయం నిధులు రూ.1,800 కోట్లు విడుదల చేయండి...

- ఉమ్మడి సంస్థల నిర్వహణ వ్యయం రూ.408 కోట్లు ఏపీ నుంచి ఇప్పించండి..
- ఎక్స్‌టర్నల్లీ ఎయిడెడ్ ప్రాజెక్టుల నిధుల వసూలు ఉత్తర్వులు ఉపసంహరించుకోండి.
- కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి



**ఢిల్లీ,డిసెంబర్ 13 (వార్తాప్రభ) :** రాష్ట్ర పునర్విభజన చట్టంలో పేర్కొన్న విధంగా తెలంగాణలోని వెనుకబడిన జిల్లాలకు పెండింగ్‌లో ఉన్న రూ. 1,800 కోట్ల గ్రాంటును వెంటనే విడుదల చేయాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రితో పార్లమెంట్‌లోని ఆమె ఛాంబర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన వెనుకబడిన జిల్లాలకు కేంద్రం నుంచి రావల్సిన గ్రాంటుపై చర్చించారు. పునర్విభజన చట్టంలో తెలంగాణలోని తొమ్మిది జిల్లాలకు ఏటా రూ. 450 కోట్ల చొప్పున గ్రాంటు విడుదలకు అంగీకరించారని ఆయన గుర్తు చేశారు. 2019-20, 2021-22, 2022-23, 2023-24 సంవత్సరాలకు సంబంధించిన గ్రాంటును ఇప్పటి వరకు విడుదల చేయలేదని, నాలుగేళ్లకు కలిపి పెండింగ్‌లో ఉన్న రూ. 1,800 కోట్ల గ్రాంటును వెంటనే విడుదల చేయాలని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.. రాష్ట్ర పునర్విభజన తర్వాత హైదరాబాద్‌లోని హైకోర్టు, రాజ్ భవన్, లోకాయుక్త, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్, జ్యుడిషియల్ అకాడమీ సహా ఇతర ఉమ్మడి సంస్థల నిర్వహణను తెలంగాణ ప్రభుత్వమే భరించిందని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి తెలియజేశారు. ఆయా సంస్థల విభజన పూర్తయ్యే వరకు నిర్వహణకు అయిన రూ. 703.43 కోట్లను తెలంగాణ ప్రభుత్వమే భరించిందని.. అందులో ఆంధ్రప్రదేశ్ వాటా రూ. 408.49 కోట్లను తెలంగాణకు చెల్లించాల్సి ఉందని సీఎం కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆ మొత్తం చెల్లింపునకు ఆంధ్రప్రదేశ్ సమ్మతి తెలిపిందని, కేంద్ర హోం శాఖ సైతం ఆ మొత్తం తెలంగాణకు చెల్లించాలని ఏపీకి లేఖలు రాసిందని సీఎం వివరించారు. అయినప్పటికీ ఇప్పటి వరకు ఆంధ్రప్రదేశ్ ఆ మొత్తాన్ని తెలంగాణకు చెల్లించలేదని...ఆ రూ. 408.49 కోట్లను వడ్డీతో సహా తెలంగాణకు చెల్లించేలా కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వాలని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. విదేశీ ఆర్థిక సహాయంతో చేపట్టిన ప్రాజెక్టులకు సంబంధించి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య రుణాల పంపిణీ విషయంలో తెలంగాణ నుంచి ఏకపక్షంగా రూ. 2,547.07 కోట్ల రికవరీకి కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా ఆదేశాలు ఇచ్చిందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు. ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వం తీవ్ర నిరసన తెలిపినా పట్టించుకోలేదని, ఈ విషయంపై మరోసారి సమీక్షించి సరైన నిర్ణయం తీసుకోవాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. కేంద్ర ప్రాయోజిత పథకాలకు సంబంధించిన నిధులన్నింటిని 2014-15లో కేవలం ఆంధ్రప్రదేశ్‌కే కేంద్ర ప్రభుత్వం కేటాయించిన విషయాన్ని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. పునర్విభజన చట్టంలోని జనాభా ప్రాతిపదికన ఆ మొత్తంలో ఏపీ నుంచి తెలంగాణకు రూ. 495.20 కోట్లు సర్దుబాటు చేయాల్సి ఉందని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. అకౌంటెంట్ జనరల్, ఆంధ్రప్రదేశ్‌కు తాము పలుమార్లు విజ్ఞప్తి చేసినా ఆ మొత్తాన్ని తెలంగాణకు సర్దుబాటు చేయడం లేదని, ఈ విషయంలో జోక్యం చేసుకొని తెలంగాణకు రావల్సిన నిధులు ఇప్పించాలని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రితో ముఖ్యమంత్రి భేటీ అయిన కార్యక్రమంలో ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, డాక్టర్ మల్లు రవి, బలరాం నాయక్, ఎం. అనిల్ కుమార్ యాదవ్, డాక్టర్ కడియం కావ్య, మాజీ ఎంపీ వి.హనుమంతరావు పాల్గొన్నారు.

# కాజీపేటలో ఇంటిగ్రేటెడ్ కోచ్ ఫ్యాక్టరీ నెలకొల్పండి..

- రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి



**ఢిల్లీ,డిసెంబర్ 13 (వార్తాప్రభ) :** కాజీపేటలో ఇంటిగ్రేటెడ్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నెలకొల్పాలని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం భేటీ అయ్యారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలో కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటును పేర్కొన్న విషయాన్ని కేంద్ర మంత్రికి సీఎం గుర్తు చేశారు. కాజీపేటలో పీరియాడికల్ ఓవర్‌హాలింగ్ (పీవోహెచ్) వర్క్‌షాప్ ఏర్పాటు చేస్తున్నట్లు రైల్వే శాఖ ప్రకటించిందని ముఖ్యమంత్రి తెలిపారు. ఆ తర్వాత సైతం కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోరుతూ తాను లేఖ రాశానని సీఎం వివరించారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు అనేది కాజీపేట వాసుల కల మాత్రమే కాదని.. యావత్ తెలంగాణ స్వప్నమని సీఎం కేంద్ర మంత్రికి వివరించారు. వికారాబాద్-కృష్ణా స్టేషన్ మధ్య పూర్తిగా రైల్వే శాఖ వ్యయంతో నూతన రైలు మార్గం నిర్మించాలని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఈ మార్గం నిర్మిస్తే దక్షిణ తెలంగాణలో మారుమూలన వెనుకబడి ఉన్న పరిగి, కొడంగల్, చిట్లపల్లె, టేకల్ కోడ్, రావులపల్లి, మాటూరు, దౌల్తాబాద్, దామరగిద్ద, నారాయణపేట్, మక్తల్ అభివృద్ధి చెందడంతో పాటు తాండూర్ సమీపంలోని సిమెంట్ క్లస్టర్, ఇతర పరిశ్రమలు అభివృద్ధికి అవకాశం ఉంటుందని వివరించారు. ఈ మార్గంతో వికారాబాద్ జంక్షన్ నుంచి కృష్ణా స్టేషన్ల మధ్య 70 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని తెలిపారు. కల్వకుర్తి-మాచర్ల మధ్య నూతన రైలు మార్గం మంజూరు చేయాలని రైల్వే శాఖ మంత్రిని సీఎం కోరారు. కల్వకుర్తి నుంచి వంగూరు-కందుకూరు-దేవరకొండ-చలకుర్తి-తిరుమలగిరి మీదుగా మాచర్ల వరకు తాము ప్రతిపాదించే నూతన మార్గం ప్రతిపాదిత గద్వాల-డోర్నకల్, ఇప్పటికే ఉన్న మాచర్ల మార్గాలను అనుసంధానిస్తుందని సీఎం వివరించారు. ఈ మార్గం నిర్మిస్తే సిమెంట్ పరిశ్రమలతో పాటు అటవీ ఉత్పత్తుల విక్రయానికి ప్రయోజనం కలుగుతుందని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. ఈ మార్గంతో సికింద్రాబాద్, గుంటూరు, డోన్ సెక్షన్ల మధ్య అనుసంధానత కలిగి శ్రీశైలం వెళ్లే భక్తుల సులభతర ప్రయాణానికి అవకాశం కల్పిస్తుందని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. డోర్నకల్-మిర్యాలగూడ (పాపటపల్లి-జాన్ పహాడ్), డోర్నకల్-గద్వాల ప్రతిపాదిత రైలు మార్గాలను పునఃపరిశీలించాలని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ రెండు రైలు మార్గాలు ఖమ్మం జిల్లాలోని


- 8లో


# వికసిత భారత్ లో ఏపీ మొదటి స్థానంలో నిలవాలి

- రాష్ట్ర అభివృద్ధిలో అందరి సహకారం అవసరం
- వ్యవస్థల బలోపేతంతో ప్రజలకు మేలు జరుగుతుంది
- భవిష్యత్ ను అంచనా వేయడంలో సీఎం చంద్రబాబు దూరదృష్టి అద్భుతం
- గత ప్రభుత్వం చేసిన దుబారా ఖర్చులతో ప్రజా ఖజానా విచ్ఛిన్నం
- ప్రజలు అన్నీ గమనిస్తారు... సరైన సమయంలో సరైన తీర్పు ఇస్తారు
- శక్తి, సంపద, సమగ్రాభివృద్ధి రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ఏకైక లక్ష్యం
- స్వర్ణ ఆంధ్ర ఏ 2047 విజన్ డాక్యుమెంట్ సీఎం మార్క్
- ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్



**విజయవాడ,డిసెంబర్ 13 (వార్తాప్రభ) :** స్వర్ణ ఆంధ్ర ఏ 2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కొన్ని గిరిజన గ్రామాల్లో సకాలంలో వైద్య సదుపాయం అందక, డోలీల్లో రోగులను, బాలింతలను తీసుకొచ్చే పరిస్థితి ఉండటం బాధాకరమన్నారు. ఇటీవల కలెక్టర్ల సదస్సులో రాష్ట్రంలో ఇలాంటి గ్రామాలు 2,854 ఉన్నాయని అధికారులు చెప్పారన్నారు... అక్కడ సరైన రోడ్ల సదుపాయం, వైద్య సౌకర్యాలకు దాదాపు రూ. 3 వేల కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారన్నారు. ఇంతటి కీలకమైన సమస్యను తీర్చడానికి ప్రభుత్వ ఖజానాలో తగినన్ని నిధులు లేవన్నారు. గత ప్రభుత్వం రుషికొండ ప్యాలెస్ కోసం రూ. 500 కోట్లు, సర్వే రాళ్లు పాతేందుకు రూ. 1,200 కోట్లను దుబారా చేసిందన్నారు. గత ప్రభుత్వం ఇష్టానుసారం ఖర్చు చేసిన నిధులు మన దగ్గర ఉంటే కనీసం 1400 గిరిజన గ్రామాలకు రోడ్ల సదుపాయం, వైద్య సదుపాయాలు కల్పించే వీలుండేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందు చూపుతో గిరిజన గ్రామాలకు మూడు దశల్లో రోడ్ల సదుపాయం కల్పించేందుకు కృషి చేస్తానని చెప్పడం ఆనందం కలిగించిందన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన విధ్వంసం నుంచి తిరిగి పుంజుకోవడానికి మనమంతా సమష్టిగా ముందుకు వెళ్లాలన్నారు... ఐశ్వర్యం, ఆరోగ్య, ఆనంద ఆంధ్రప్రదేశ్ సాకారమే లక్ష్యంగా స్వర్ణ ఆంధ్రఏ2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమం ఎంతో మంచి కార్యక్రమం అన్నారు. ట్విన్ టవర్స్ వంటి అద్భుతమైన కట్టడాలను నిర్మించడం చాలా కష్టమన్నారు. వాటిని కూల్చివేసేందుకు తీవ్రవాదులకు నిమిషాలే పట్టిందన్నారు. ఏ వ్యవస్థ అయినా, నిర్మాణాన్ని అయినా నిర్మించడం చాలా కష్టం. కూల్చేయడం తేలిక. గత ప్రభుత్వం కూల్చివేతలతో తన పాలనను మొదలుపెట్టి పూర్తిగా కూలిపోయిందన్నారు. అధికారులు వారి బలం వారే తెలుసుకోవాలన్నారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు మీ శక్తిని మీరు తెలుసుకోవాలి, వ్యవస్థలను గాడిలో పెట్టే కీలకమైన శక్తి ప్రభుత్వ కార్యనిర్వాహక యంత్రాంగం దగ్గర ఉందన్నారు. దానిని తెలుసుకొని పని చేస్తే మనందరం కలలుగనే కొత్త ఆంధ్రప్రదేశ్ కచ్చితంగా సాధ్యమన్నారు. మీ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తిస్తే దేనికి భయపడాల్సిన అవసరం లేదన్నారు. గత ప్రభుత్వంలో వ్యవహరించినట్లుగా ఒత్తిళ్ళకు, భయాలకు అతీతంగా పనిచేయండన్నారు. మీకు కచ్చితంగా ప్రభుత్వ మద్దతు ఉంటుంది. మీరు చేసే పని ప్రజలకు మేలు చేసేది అయితే దానిని ప్రోత్సహించే బాధ్యత మేము తీసుకుంటామన్నారు. 1994 సమయంలో విజన్ 2020 అని ముఖ్యమంత్రి చెప్పినప్పుడు అపహాస్యం చేసిన వ్యక్తులే ఈరోజు సైబరాబాద్ లో స్థలాలు కొనుక్కుని ఆనందంగా ఉన్నారన్నారు. 2047 నాటికి రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి అనే ఉద్దేశంతో తీసుకువచ్చిందే ఈ "స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ డాక్యుమెంట్" అన్నారు.

**రూల్ ఆఫ్ లా బలంగా ఉండాలి..** చాలా మంది పెట్టుబడుదారులు ఇతర దేశాలకు వెళ్ళడానికి ప్రధాన కారణం అక్కడ రూల్ ఆఫ్ లా చాలా బలంగా ఉండటం. రూల్ ఆఫ్ లా అనేది బలంగా ఉన్నప్పుడే రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుంది. అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలనుకునే ప్రతి ఒక్కరికి కూడా రూల్ ఆఫ్ లా సమానంగా ఉండాలి. గోవా గొప్ప పర్యటక ప్రాంతం. ఆ రాష్ట్రానికి సగం ఆదాయం పర్యటకం మీదనే వస్తోంది. మన రాష్ట్రానికి కూడా విశాలమైన తీరప్రాంతం ఉంది. గోవా కంటే అద్భుతాలు చేయగలిగే వనరులు మన దగ్గర ఉన్నాయి. రాష్ట్రానికి వచ్చే విదేశీ పర్యటకులకు రక్షణ కల్పించడం మన ప్రధాన బాధ్యత.

**ముఖ్యమంత్రి, నేను పరస్పరం గౌరవించుకుంటాం...** ముఖ్యమంత్రి చంద్రబాబు నాకు ఎంతో గౌరవం ఇస్తారు. ఏ విషయంలో కూడా సంప్రదింపులు


- 7లో


# ఆల్ ది బెస్ట్.. పరీక్షలంటే భయమొద్దు..

- ఆత్మస్థైర్యం..విజయానికి చిహ్నం
- స్వర్ణాంధ్ర @ 2047 ఆవిష్కరణలో నున్న హైస్కూల్
- విద్యార్థులతో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మాటామంతి




**విజయవాడ, డిసెంబర్ 13 (వార్తాప్రభ) :** ఏమ్మా బాగున్నారా.. ఏం చదువుతున్నారు.. ఎక్కడ నుంచి వచ్చారు.. అంటూ విజయవాడ రూరల్ మండలం నున్నలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ముచ్చటించారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో స్వర్ణాంధ్రఏ2047 విజన్ డాక్యుమెంట్ విడుదల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్టేడియం ఆవరణలో ప్రత్యేకంగా పది సూత్రాలు ఒక విజన్ పేరుతో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ తదితరులు సందర్శించారు. విజన్ డాక్యుమెంట్ విడుదలకు ముందు స్టాళ్లను సందర్శించిన వారు అక్కడ పది సూత్రాలు ఒక విజన్ స్టాల్‌లో నైపుణ్యం, మానవ వనరుల అభివృద్ధి స్టాళ్లలో నున్న హైస్కూల్ పదో తరగతి విద్యార్థినులు గాజుల సంధ్య, పానకాల భవ్యశ్రీతోపాటు పటమట జీడీఈటీ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థిని జ్ఞానప్రసూనతో కొద్దిసేపు వారు మాట్లాడారు. ఎక్కడ నుంచి వచ్చారు, ఏం చదువుతున్నారని ప్రశ్నించగా, తాము నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నట్లు సంధ్య, భవ్యశ్రీ తెలిపారు. వచ్చే ఏడాది మార్చి 17వ తేదీ నుంచి జరగనున్న పరీక్షలపై చంద్రబాబు వారిని ఆరా తీశారు. పరీక్షలకు బాగా ప్రిపేర్ అవుతున్నామని, పాఠశాలలో ఉపాధ్యాయులు తమకు ప్రత్యేకంగా శిక్షణ ఇస్తున్నారని వివరించారు. అందుకు ప్రతిగా ముఖ్యమంత్రి చంద్రబాబు పరీక్షలంటే భయం వేయడం లేదా అని ప్రశ్నించగా, ఏమాత్రం భయంలేదని విద్యార్థినులు సమాధానం ఇవ్వడంపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. పదో తరగతి పరీక్షల గురించి అక్కడే ఉన్న విద్యాశాఖ ఉన్నతాధికారులను కూడా చంద్రబాబు ఆరా తీశారు. అనంతరం ఆ విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పి చంద్రబాబు, పవన్ కల్యాణ్ విజన్ డాక్యుమెంట్ విడుదల కార్యక్రమానికి వెళ్లారు. ఇదిలావుండగా, తొలిసారిగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను ప్రత్యక్షంగా చూడటంపై నున్న హైస్కూల్ విద్యార్థినులు సంధ్య, భవ్యశ్రీ ఆనందం వ్యక్తం చేశారు. ఇటీవల నున్న జిల్లాపరిషత్ పాఠశాలలో జరిగిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశానికి హాజరైన జిల్లా కలెక్టర్ లక్ష్మీశ విద్యార్థుల ప్రతిభను గుర్తించి కార్యక్రమంలో భాగస్వాములను


- 8లో

## రాష్ట్ర పరిస్థితులు కూటమి ప్రభుత్వం గాడిలో పెడుతోంది



**కాకినాడ,డిసెంబర్ 13 (వార్తాప్రభ) :** గత ప్రభుత్వం హయాంలో అస్తవ్యస్తంగా మారిన రాష్ట్ర పరిస్థితులపై ఎన్డీఏ కూటమి దృష్టి పెట్టి గాడిలో పెడుతోందని నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. అలాగే రంపచోడవరం నారా లోకేష్ యువజన ఫౌండేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన దంతులూరి దుర్గా ప్రశాంత్ వర్మ శుక్రవారం అన్న ఎన్టీఆర్ జనార్దన్ క్యారేజీలో 943వ రోజు పేదలకు చికెన్ బిర్యాని అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే శిరీషా దేవి గెలుపులో దంతులూరి దుర్గా ప్రశాంత్ వర్మ పాత్ర ఉందన్నారు. ఎన్డీఏ కూటమి ఆరు నెలల కాలంలో అభివృద్ధి దిశగా రాష్ట్రాన్ని తీసుకువెళ్లేందుకు సీఎం చంద్రబాబు,మంత్రి లోకేష్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారన్నారు.అభివృద్ధిలో సహకరిస్తున్న టీడీ జనార్దన్ వనమాడి కొండబాబు, బుచ్చిబాబులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు బత్తుల సూర్యప్రసాద్, కాకినాడ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కర్రి వీరబాబు, మండపాక సాయిరాం, అడపా జగదీష్ ఫౌండేషన్ సభ్యులు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైద్య శిబిరాలకు విశేషం స్పందన

- ఎఐసిసీ అధ్యక్షుడు బ్రదర్ రిక్కీ గూటం
- క్యాన్సర్,తదితర వ్యాధులపై అవగాహన



**కాజులూరు/ ఉప్పుమిల్లి,డిసెంబర్ 13 (వార్తాప్రభ) :** మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్, ఏఐసీసీ సంయుక్త ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్న వైద్య శిబిరాలకు విశేష స్పందన లభిస్తోందని ఏఐసీసీ ప్రెసిడెంట్ రిక్కీగూటం,(డాక్టర్ సుధా నంద (గైనికాలజిస్టు)లు పేర్కొన్నారు. శుక్రవారం నాడు కాజులూరు మండలం ఉప్పుమిల్లి గ్రామంలో ఆనంద చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా రిక్కీ గూటం మాట్లాడుతూ తాము నిర్వహిస్తున్న వైద్య శిబిరాలకు విశేష స్పందన లభిస్తోంది, ప్రతిఒక్కరు ఈ శిబిరాలకు వచ్చి వైద్య పరీక్షలు చేయించుకొంటున్నారనితెలిపారు. శనివారం నాడు పిఠాపురం, నర్సీపట్నంతో పాటు పలు ప్రాంతాలలో మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరాలు డాక్టర్ .సుధా నంద ,డాక్టర్ భావనల పర్యావేక్షణలో పరీక్ష నిర్వహించారు. అదేవిధంగా సిరి డెంటల్ క్లినిక్ ,దృష్టి కంటి ఆస్పటల్ ఆధ్వర్యంలో దంతా,కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపులు లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తన్మయీ రామచంద్ర , కంటి వైద్య నిపుణులు మాధురి, మహాత్మా గాంధీ డాక్టర్లు, సిబ్బంది, పి.శ్రీను బాబు,నాయుడు,ట్రస్టు తరపున వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

- బీచ్ పార్కును సందర్శించిన కమిషనర్



**కాకినాడ,డిసెంబర్ 13 (వార్తాప్రభ) :** బీచ్ పార్కులో జరుగుతోన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని నగర పాలక సంస్థ కమిషనర్,కౌడా వైస్ చైర్‌పర్సన్ భావన ఐఏఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కాకినాడ సాగర తీరాన ఉన్న బీచ్ పార్కును కమిషనర్, కౌడా అధికారులతో కలిసి పరిశీలించారు. బీచ్ పార్కును సందర్శకులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. రోడ్డు, డివైడర్ మధ్య గ్రీనరీ, ఆర్చ్ వంటి పనులను సకాలంలో పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈనెల 20వ తేదీన బీచ్ పార్కులో ఉత్సవాలు నిర్వహించనున్న నేపథ్యంలో ఈ పనులన్నీ పూర్తి చేయాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంట కౌడా సెక్రటరీ కాళీబాబు,ఇంజినీరింగ్ శాఖ అధికారులు ఉన్నారు.

## మంత్రి రవీందర్ ను పరామర్శించిన నూకసాని బాలాజీ




**మచిలీపట్నం,డిసెంబర్ 13 (వార్తాప్రభ) :** మంత్రి కొల్లు రవీంద్ర సోదరుడు కొల్లు వెంకటరమణ ఇటీవల గుండెపోటుతో మరణించడం చాలా బాధాకరమనీ ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ చైర్మన్ ఒకసాని బాలాజీ పేర్కొన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర ని మచిలీపట్నంలో శుక్రవారం వారి ఇంటికి వెళ్లి ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ పరామర్శించారు. కొల్లు వెంకటరమణ ఆత్మ శాంతించాలని నూకసాని భగవంతుని కోరుతూ, కొల్లు రవీంద్ర కుటుంబ సభ్యులకు ప్రగాఢ సాను భూతిని తెలిపారు.

## సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ



**కాకినాడ రూరల్,డిసెంబర్ 13 (వార్తాప్రభ) :** కాకినాడ రూరల్ శాసనసభ్యులు చేతుల మీదుగా సిఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు. గుడారిగుంటలో గల కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి సహాయనిధి సిఎం ఆర్ ఎఫ్ నుండి వచ్చిన రూ.7 లక్షల చెక్కును లబ్ధిదారులు సూర్య భాస్కర్ కుటుంబానికి ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ ) చేతుల మీదుగా అందజేశారు.

## సుహాసినులసే ఘనంగా శ్రీ హనుమత్ వ్రతం



**విస్సన్నపేట,డిసెంబర్ 13 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో శ్రీ కోదండ రామాంజనేయ స్వామి ఆలయంలో సుహాసినిలసే శ్రీ హనుమత్ వ్రతం ఘనంగా నిర్వహించారు. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత ఋతువు మార్గశిర మాసం శుక్ల పక్షం త్రయోదశి సందర్భంగా శ్రీ హనుమత్ వ్రతాన్ని పూజా మండపంలో శ్రీ గణపతి హనుమ మూర్తులను ప్రతిష్ఠించి పూజా మండపం సుగంధ పరిమళాలు వెదజల్లే పూలతో మామిడి తోరణాలతో సుసంపన్నం చేస్తూ విఘ్నాలను తొలగించడానికి శ్రీ గణపతిని తొలుత పూజించి అనంతరం శ్రీ హనుమాన్ పూజ ప్రారంభించడం జరిగింది. షోడశోపచార పూజ తో పాటు స్వామివారి స్నానం, పంచామృత అభిషేకం, నైవేద్యం, మరియు హారతి వీటితోపాటు హనుమాన్ వ్రతంలో భాగంగా హనుమాన్ చాలీసా, సంకట్ మోచన్ హనుమాన్ స్తోత్రం తదితరాలతో పూజించడం జరిగింది. అనంతరం సుహాసినిలచే హారతి భక్తిశ్రద్ధలతో అందించారు. పూజ ముగిసిన అనంతరం తీర్థ ప్రసాదాలు అందుకున్నారు.

## మరో గ్రంథాలయ ఉద్యమం ప్రారంభం

- నేడు బెజవాడలో ప్రదర్శన,సదస్సు
- పెద్దఎత్తున హాజరుకానున్న ఉద్యమకారులు



**విజయవాడ,డిసెంబర్ 13 (వార్తాప్రభ) :** గ్రంథాలయాల పునర్వికాసానికి మరో ఉద్యమం రేపటి నుంచి ప్రారంభం అవుతుందని గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ వేదిక కన్వీనర్ వల్లూరు శివప్రసాద్ తెలిపారు. శనివారం ఉదయం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం దగ్గర తెలుగు తల్లి విగ్రహం నుంచి గవర్నర్‌పేటలోని లెనిన్ విగ్రహం వరకు ప్రదర్శన అనంతరం సదస్సు జరుగుతుందని ఆయన వివరించారు. స్వతంత్ర ఉద్యమంలో కీలక భూమిక పోషించిన గ్రంథాలయాలు రోజురోజుకు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని అన్నారు. ప్రభుత్వం స్థానిక సంస్థలు గ్రంథాల సెస్సు వాసులు చేయటం ద్వారా కోట్లాది రూపాయలు సేకరిస్తున్నాయి. ఆనిధులను గ్రంథాలయాల అభివృద్ధికి కేటాయించడం లేదు. అవసరమైన పుస్తకాలు కొనుగోలు చేయడం లేదు. సిబ్బంది నియామకం జరపటం లేదు. దీనివల్ల గ్రంథాలయాల సేవలు మృగ్యం అవుతున్నాయి .ఇదే ఒరబడి కొనసాగితే రాబోయే కొద్ది రోజుల్లోనే గ్రంథాలయాలు కనుమరుగయ్యే ప్రమాదం ఉంది. దీన్ని గమనించి గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ వేదిక ఈనెల 8వ తేదీన విజయవాడలోని బుక్ ఫెస్టివల్స్ సొసైటీ సమావేశ మందిరంలో సమావేశం అయింది. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని రచయితలు, ప్రచురణకర్తలు, పుస్తక ప్రియులు, విద్యావేత్తలు, గ్రంథాలయాల అభిమానులు, రచయిత సంఘాల నేతలతో సమావేశం నిర్వహించారు. అదేరోజు గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ వేదిక ఆవిర్భవించింది .ఈ ఉద్యమ వేదిక కార్యాచరణ ప్రణాళికలు ప్రకటించింది. శనివారం నాడు గ్రంథాలయ పునర్వికాస వేదిక నడుము కడదాం నినాదంతో ప్రదర్శన, సదస్సులను నిర్వహిస్తున్నట్లు శివప్రసాద్ పేర్కొన్నారు .ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రచయితలు, పుస్తక ప్రియులు, విద్యావేత్తలు గ్రంథాల అభిమానులు, రచయిత సంఘాల నేతలు హాజర అవుతారని తెలిపారు.

## రాజ్యసభకు సానా సతీష్ ఏకగ్రీవంగా ఎన్నిక



**కాకినాడ,డిసెంబర్ 13 (వార్తాప్రభ) :** ఏపీలో తాజాగా రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేసిన తూర్పుగోదావరి జిల్లా టీడీపీ నేత సాన సతీష్ బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.దీంతో ప్రస్తుతం ఏపీ నుంచి టీడీపీకి ప్రాతినిధ్యం వహిస్తున్న ఏకైక కాపు ఎంపీగా సతీష్ బాబు నిలబోతున్నారు.గత పార్లమెంట్ ఎన్నికల్లో జనసేన ఎంట్రీతో టీడీపీ నుంచి కాపు సామాజిక వర్గానికి చెందిన నేతలకు ఎంపీగా పోటీ చేసే అవకాశం రాలేదు. దీంతో కాపు సామాజిక వర్గానికి చెందిన సానా సతీష్ బాబును చంద్రబాబు రాజ్యసభకు పంపాలని నిర్ణయించుకున్నారు.ఈ నేపథ్యంలో ఆయనకు పోటీ కూడా లేకపోవడంతో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.తూర్పు గోదావరి జిల్లాకు చెందిన సానా సతీష్ బాబుకు టీడీపీలో కీలక నేతగా పేరుంది.గతంలో పలు ఎన్నికల్లో టీడీపీకి తెర వెనుక ఉండి నడిపించిన నేపథ్యం ఆయనకు ఉంది.దీంతో సతీష్ బాబు సేవల్ని గుర్తించిన తెలుగు దేశం పార్టీ అధిష్టానం సానా సతీష్ ను రాజ్యసభకు పంపింది. అలాగే ఐటీ,విద్య మంత్రి నారా లోకేష్ కు కూడా అత్యంత సన్నిహితుడిగా పేరుంది. సానా సతీష్ బాబును ఎంపీగా పంపాలనే ప్రతిపాదన కూడా లోకేష్ నుంచే వచ్చిందనే ప్రచారం ఉంది.ఈ నేపథ్యంలో కాపు సామాజిక వర్గానికి చెందిన ఎంపీని టీడీపీ రాజ్యసభకు పంపింది. తద్వారా పార్లమెంటరీ పార్టీలో కాపు సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం లభించలేదన్న చర్చకు ఫుల్ స్టాప్ పెట్టేసింది.

## యువ ఉత్సవ్ యువత ప్రతిభా ప్రకాశానికి చక్కని వేదిక జేసీ రాహుల్ మీనా

- ఉత్సాహంగాఉల్లాసంగా యువ ఉత్సవ్..



**తాళ్ళరేవు,డిసెంబర్ 13 (వార్తాప్రభ) :** యువ ఉత్సవ్ లాంటి కార్యక్రమాలు నేటి యువతరానికి స్ఫూర్తిదాయకంగా ఉండడంతోపాటు వారిలోని ప్రతిభా పాటవాలను వెలికి తీసేందుకు, దేశభక్తిని పెంపొందించేందుకు ఉపయోగపడతాయని కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా పేర్కొన్నారు. భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు,క్రీడల మంత్రిత్వ శాఖ, కాకినాడ జిల్లా నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువ ఉత్సవ్ కార్యక్రమం శుక్రవారం పైడా కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్,పటవలలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జేసీ రాహుల్ మీనా హాజరై విజేతలకు బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతరం సానుకూల దృక్పథంతో ఇటువంటి పోటీలలో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ యువ ఉత్సవ్ కార్యక్రమం ద్వారా వచ్చిన అవకాశాన్ని యువతి,యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.రాష్ట్ర రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులు మరింత పట్టుదలతో కృషి చేసి రాష్ట్ర,జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటాలని జేసీ ఈ సందర్భంగా సూచించారు. పైడా కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ప్రకాష్ మాట్లాడుతూ స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత తాము అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు. యువ ఉత్సవంలో భాగంగా మెడికల్, డీఆర్డీఏ,అగ్నిమాపక ఇతర శాఖల స్టాళ్లను జేసీ రాహుల్ మీనా అధికారులతో కలిసి పరిశీలించారు. నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి దూలం కిషోర్ మాట్లాడుతూ యువ ఉత్సవ్ లో భాగంగా ఇండియా ఏ2047 నాటికీ దేశం ప్రపంచానికి దిక్సూచిలా ఉండాలన్నారు. అందుకు ఇలాంటి కార్యక్రమాలు మరింత దోహదపడతాయన్నారు. ప్రజలలో మన దేశం విభిన్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వం గురించి ప్రశంసలను సృష్టించడం వంటివి చేయవచ్చని ఆయన తెలిపారు.భారతదేశం ఇటీవల సంవత్సరాలలో వివిధ రంగాలలో సాధించిన ముఖ్యమైన పురోగతిని ప్రదర్శించడానికి యువ ఉత్సవాలు లాంటి కార్యక్రమాలు చక్కని వేదికలా ఉపయోగపడతాయన్నారు. అలాగే యూత్ క్లబ్ సభ్యుల కోసం ఫోరమ్ వంటి ప్రతిభను చేర్చడానికి ఈ కార్యక్రమంలో భాగంగా చేయబడటం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.కాకినాడ జిల్లా యువతీ యువకులు అత్యద్భుత ప్రతిభను ప్రదర్శించి జాతీయ స్థాయిలో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాలేజీ సెక్రటరీ నిత్య,కాలేజీ ఇంక్యుబేషన్ డైరెక్టర్ వంశీ,జిల్లా నలుమూలల నుంచి యువత,యువతీ యువకులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై దాడులు అనైతికం: ఎపిఎంఎఫ్ ఖండన

**కాకినాడ,డిసెంబర్ 13 (వార్తాప్రభ) :** కడప జిల్లా వేముల వద్ద సాగునీటి సంఘాల ఎన్నికలలో విధి నిర్వహణలో ఉన్న విరీడియా ప్రతినిధులపై అధికార పార్టీకి చెందిన కార్యకర్తలు దాడి చేయడాన్ని ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి వీధి సాయినాథ్, కాకినాడ జిల్లా అధ్యక్షులు వలవల దుర్గారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ రెడ్డిపల్లి రాజేష్, మహిళా కార్యదర్శి పెద్దిరెడ్డి నందిని తీవ్రంగా ఖండించారు. జర్నలిస్టులపై దాడి చేసిన వారిని చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు రాజకీయ పార్టీలనూ ఆపాదించడం తగదని, ఆయా యాజమాన్యాలపై ఉన్న వ్యక్తిగత, రాజకీయ కక్షలను జర్నలిస్టులపై చూపడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. ఇటీవల జర్నలిస్టులపై దాడులు అధికమవుతున్నాయని, ఇలాంటి దాడుల్ని ప్రజాస్వామ్యవాదులంతా ముక్తకంఠంతో ఖండించాలన్నారు. నిందితులెంతటివారైనా కేసులు నమోదు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు.

## వాయిదా పడిన రెండవ రోజు శిక్షణా తరగతులు

**జి.కొండూరు,డిసెంబర్ 13 (వార్తాప్రభ) :** లోకలైజేషన్ ఆఫ్ సస్టైనబుల్ డవలప్మెంట్ గోల్స్ పై ఫ్రెండ్ ఒక రోజు నిర్వహించాల్సిన శిక్షణ తరగతులు వాయిదా వేసినట్లు ఎంపీడీవో బి.వి.రామకృష్ణ నాయక్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు.వివిధ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు, మండలంలోని 22 గ్రామ గ్రామపంచాయతీ సర్పంచ్ లకు,గ్రామ పంచాయతీ కార్యదర్శులకు, గ్రామ సచివాలయ సిబ్బందిని రెండు బ్యాచు లుగా విభజించి రెండు రోజుల పాటు శిక్షణా కార్యక్రమం నిర్వహించవలసి ఉందని,ఈ నెల 12 వ తేదీన మొదటి రోజు శిక్షణా కార్యక్రమాన్ని విజయవంత ముగా పూర్తి చేశామని తెలిపారు.13న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చే స్వర్ణ ఆంద్ర- 2047 విజన్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఉన్నందున రెండవ రోజులు అనగా 13 వ తేదీన నిర్వహించాల్సిన శిక్షణ తరగతులు డిసెంబర్ 17 వ తేదీ నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో తెలియజేశారు.

## సాగునీటి ఎన్నికలకు సర్వం సిద్ధం

- మండల తాసిల్దార్ లక్ష్మీ కళ్యాణి



**విస్సన్నపేట,డిసెంబర్ 13 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో సాగునీటి ఎన్నికలకు సంబంధించి ఎన్నికల మెటీరియల్ అందరికీ అందించడం జరిగిందని మండల తాసిల్దార్ లక్ష్మీ కళ్యాణి తెలిపారు. శనివారం ఉదయం ట్యాంకులు వారీగా నీటి వినియోగం దారుల అధ్యక్ష ఉపాధ్యక్ష ఎన్నికలకు సంబంధించి ప్రక్రియ ప్రారంభమవుతుందని 9 గంటల నుండి 9 గంటల 15 నిమిషాల లోపు ఏకాభిప్రాయాన్ని గుర్తించడం జరుగుతుంది అని 9 గంటల 15 నిమిషాల నుండి 9 గంటల 45 నిమిషాల వరకు ఏక అభిప్రాయం లేనిచోట ఓటర్ల ఎంపికను చేతులెత్తు ప్రదర్శన ద్వారా గాని ఓట్లు స్లిప్పుల ద్వారా కానీ తెలుసుకునేందుకు తదనుగుణంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆమె చెప్పారు. ప్రాదేశిక నియోజకవర్గం అధికారి 9:45 నుండి 10 :15 గంటల వరకు పోటీదారుల నామినేషన్ పత్రాలను తీసుకోవడం జరుగుతుంది. 10 :15 నుండి 10 :30 వరకు నామినేషన్ల పరిశీలన ప్రాదేశిక నియోజకవం- ర్గం వారీగా తెలుగులో అక్షర క్రమంగా తుది జాబితా ప్రకటించడం జరుగుతుంది అని 10:30 నుండి 12:30 వరకు సభ్యులను ఎన్నుకోవడం ప్రక్రియ పూర్తయిన వెంటనే ప్రాదేశిక నియోజకవర్గంల వారీగా ఓటర్ స్లిప్పులు లెక్కింపు మరియు ఫలితాలు ప్రకటన ఒంటిగంటలోపు జరుగుతుందన్నారు. మూడు గంటల నుండి 5 గంటల లోపు అధ్యక్షుడు మరియు ఉపాధ్యక్షుడు ఎన్నికల కార్యక్రమం జరుగుతోందని మండలంలో 23 మైనర్ ట్యాంకులు ఒక మేజర్ ట్యాంకు ఉన్నాయని ఆరుగురు పిఓలు ఒక ఎన్నికల అధికారి ప్రతి ఒక్క పోలింగ్ బూత్ లో ఉంటారని మేజర్ వాటర్ ట్యాంకు పరిధిలో 15 53 మంది ఉన్నారని మైనర్ వాటర్ ట్యాంకుల పరిధిలో 54 81 మంది ఓటర్లు ఓట్లు వేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. శాంతియుతంగా ఓటింగ్ జరిగేందుకు అందరూ సహకరించాలని ఎమ్మార్వో విజ్ఞప్తి చేశారు.

## పాలన అంటే ప్రజా భవన్ ను కూల్చడం కాదు

- ఆనాడు చంద్రబాబు ఇంటర్నెట్ అంటే నవ్విన వారే నేడు కొనియాడుతున్నారు
- విజయవాడ స్వర్ణాంధ్ర విజన్ 247 బహిరంగ సభలో ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ,డిసెంబర్ 13 (వార్తాప్రభ) :** స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ ను శుక్రవారం విజయవాడ ఇందిరా గాంధీ స్టేడియంలో సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరితో పాటు పలువురు మంత్రులు, కలెక్టర్లు, అధికారులు హాజరయ్యారు.ఈ బహిరంగ సభలో పాల్గొన్న ఏపీ ప్రభుత్వ విప్,స్థానిక ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతు స్వర్ణాంధ్ర @ 2047 విజన్ డాక్యుమెంట్ అద్భుతమన్నారు.ఈరోజు ఏపీ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసిన రోజు అని కొనియాడారు. స్వర్ణాంధ్రఏ2047 విజన్ డాక్యుమెంట్ కోసం చంద్రబాబు అహర్నిశలు శ్రమించారన్నారు. నాడు చంద్రబాబు ఇంటర్నెట్ అంటే నవ్వారని, ఇవాళ పంప్?సెట్?ను కూడా ఇంటర్నెట్ ద్వారా నడిపిస్తున్నారన్నారు. ప్రపంచ దేశాల్లో అత్యధికంగా సంపాదించే జాబితాలో తెలుగువాళ్లు ఉన్నారంటే దానికి కారణం చంద్రబాబు అన్నారు. పరిపాలన అంటే ప్రజాభవన్?ను కూల్చేయడం కాదని, ప్రజలను అభివృద్ధి పథంలో నడిపించే వాడే నిజమైన నాయకుడు అని చంద్రబాబు లాంటి నాయకుడు ఉన్నందుకు తెలుగుజాతి గర్వపడుతోందన్నారు. చంద్రబాబు వ్యక్తిగత లక్ష్యాలేవీ లేవు అని, ప్రజల బాగోగులు చూడడమే చంద్రబాబు లక్ష్యం అని స్పష్టం చేశారు. రోడ్లు, ఐటీ, డ్రిప్ గురించి 30 ఏళ్ల క్రితమే చంద్రబాబు చెప్పారు అని సౌమ్య ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## విజన్ 2047 లో ప్రత్యేక ఆహ్వానితులుగా పారేపల్లి, రామిరెడ్డి లు



**నందిగామ,డిసెంబర్ 13 (వార్తాప్రభ) :** శుక్రవారం విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన స్వర్ణాంధ్ర 2047 కార్యక్రమానికి స్థానిక సామాజిక సేవకులు పారేపల్లి సాయిబాబు మరియు పర్యావరణ పరిరక్షణ సేవకులు రామిరెడ్డి శ్రీధర్ లు నియోజకవర్గం నుండి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ 2047 రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ చరిత్రను తిరగరాయనున్నదని .... తద్వారా దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అగ్ర భాగాన నిలవనున్నదని తెలిపారు.మంచి ఆలోచనా సరళి పది అంశాల రూపకల్పన తో ఐదు కోట్ల మంది ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఉపయోగకరమైన డాక్యుమెంట్ ను ఈ సందర్భంగా చంద్రబాబు గారు ఆవిష్కరించారు.మంచి కార్యక్రమంలో మమ్మల్ని పాల్గొనేందుకు అవకాశం కల్పించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు వారు తెలిపారు.

## తొర్లికొండ నాగచైతన్య జ్ఞాపకార్థం ట్రై సైకిళ్ల పంపిణీ




**నందిగామ,డిసెంబర్ 13 (వార్తాప్రభ) :** లయన్స్ క్లబ్ ఆఫ్ నందిగామ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీసీతారామాంజనేయ స్వామి వారి దేవస్థానంలో తొర్లికొండ నాగచైతన్య జ్ఞాపకార్థం ఆమె తండ్రి వెంకట్ రావు ఇద్దరు వికలాంగులకు ట్రై సైకిళ్లను అందజేశారు. ఈ ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు మందడపు సీతారామయ్య మాట్లాడుతూ వికలాంగులకు ట్రై సైకిల్ అందించిన దాతలకు అభినందించారు. లైన్స్ క్లబ్ ఆఫ్ నందిగామ శాఖ ద్వారా పేద ప్రజలకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కే లక్ష్మీకాంత్,బిజెపి కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య,ఆర్ ఎల్ నరసింహారావు,మారం సత్యనారాయణ,మారం అమరయ్య,తుటారి కృష్ణ. యరగొర్ల లక్ష్మణరావు, చిరుమామిళ్ల శ్రీనివాసరావు, గోపు సుబ్రహ్మణ్యం,శ్రీనివాస్. పాల్గొన్నారు. లయన్స్ క్లబ్ ద్వారా అందించిన దాతకు కృతజ్ఞతలు తెలిపారు.

## పైడమ్మ తల్లి జాతరలో శాంతి భద్రతలకు విఘాతం కలిగితే సహించేది లేదు

- బందరు డి.ఎస్.పి సుభాన్ హెచ్చరిక



**పెడన,డిసెంబర్ 13 (వార్తాప్రభ) :** పట్టణంలో జరిగే శ్రీ పైడమ్మ తల్లి జాతర మహోత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా గ్రామ దేవత పైడమ్మ జాతరను జయప్రదం చేసేందుకు ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని బందర్ డిఎస్పి సుభాన్ పేర్కొన్నారు ఈనెల 14వ తేదీ నుండి 24వ తేదీ వరకు 11 రోజులపాటు జరగనున్న పైడమ్మ జాతరకు సంబంధించి ఏర్పాట్లపై పట్నంలోని బ్రహ్మపురం దేవాంగ కళ్యాణ మండపం నందు వివిధ శాఖల అధికారులతో డిఎస్పి సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతరను విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సంఘ పెద్దలు పీస్ కమిటీ సభ్యులు ప్రజాప్రతినిధులు పోలీస్ శాఖకు సహకరించాలి అన్నారు. ఆలయ ఈవో తిక్కిచెట్టి వీర వెంకట మోహన్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిఐ నాగేంద్ర ప్రసాద్ ఎస్సైలు పోలీస్ సిబ్బంది వైసిపి కౌన్సిలర్లు కటకం ప్రసాద్ సిరివెళ్ల జేవిష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## వైసీపీ ధర్నా అట్టర్ ఫ్లాప్!

వైసీపీ ఓటమి తరువాత అన్ని శక్తులూ కూడ దీసుకుని తొలిసారి వీధులలోకి వచ్చింది. ప్రజా సమస్యలు అంటూ రోడ్డు మీదకు వచ్చి ఆందోళనలు చేసింది. అయితే వైసీపీ ధర్నా హిట్టా ఫట్టా అంటే అట్టర్ ఫ్లాప్ అని టాక్ అయితే వస్తోంది. ఎందుకూ అంటే జనాలు లేని జనాలతో సంబంధం లేని విధంగా మొక్కుబడిగా కొద్ది మంది పార్టీ నేతలతో అలా సాగిపోయిన ఒక సాదా సీదా కార్యక్రమంగా ఇది మిగిలింది అని అంటున్నారు. ఆరు నెలలు సాధన చేసి మరీ ఈ విధంగా జనంలోకి వస్తే ఎలా అన్న కామెంట్స్ పడుతున్నాయి. ఏపీలో కూటమి ప్రభుత్వం బలంగా ఉంది. మూడు పార్టీలు ఐక్యంగా ముందుకు పోతున్నాయి. ఎటు చూసినా కూటమి ప్రభుత్వ విధానాలూ నినాదాలే కనిపిస్తున్న వేళ ప్రజలు ఇంకా ఆశల ఊసులతోనే కాలక్షేపం చేస్తున్న వేళ రాంగ్ టైం లో వైసీపీ ఈ ఆందోళలనలకు పిలుపు ఇచ్చిందా అన్న చర్చ ఉండనే ఉంది. అయిదేళ్ళ పాటు కూటమి ప్రభుత్వానికి సమయం ఇస్తే వైసీపీ మరిన్నాళ్ళు ఆగలేదా అని సొంత పార్టీలోనే విమర్శలు నేతలు చేస్తున్న నేపథ్యంలో ఈ ధర్నా అయితే జనాల్లోకి వెళ్ళలేకపోయింది అని అంటున్నారు. దాంతో రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ చేపట్టిన ఈ ధర్నాకు జనాల నుంచి పెద్దగా రియాక్షన్ అయితే రాలేదని అంటున్నారు. సాధారణంగా జనం మనసెరిగి రాజకీయ నేతలు ఆందోళలను చేపడతారు. ఎందుకంటే వారి చేయి కలిస్తేనే తప్ప గట్టిగా చప్పట్లు వినిపించవు లేకపోతే ఒంటి చేత్తో చప్పట్లు కొట్టుకోవడం ద్వారా ఆయాసమే మిగులుతుంది. అయితే వైసీపీ అటు అసెంబ్లీకి వెళ్ళక ఇటు పార్టీలో కూడా నిండా నైరాశ్యం కమ్ముకున్న నేపథ్యంలో ఏ ఒక్కరూ బయటకు రాని దుస్థితి ఉంది. దానిని చేదించడానికి అన్నట్లుగా అధినాయకత్వం ధర్నాలకు పిలుపు ఇచ్చింది. అంటే పార్టీ జనాలను తట్టి లేపేందుకు ఈ ఆందోళనలు అన్న మాట. ఎంత మంది పార్టీలో యాక్టివ్ గా ఉన్నారు ఎవరు తెర వెనకన ఉన్నారు అన్నది తేలిపోవడానికి కూడా పార్టీ హైకమాండ్ అనుసరించిన మార్గం ఇదని అంటున్నారు. అయితే పార్టీ వరకూ ఇది ఓకేగా ఉన్నా జనాలతో ముడిపడి ఉన్న ఆందోళనలకు వారి ప్రమేయం కూడా అవసరమే కదా అన్న మాట వినిపిస్తోంది. జనం మూడ్ ఎలా ఉంది, వారు నిజంగా ప్రభుత్వం మీద పూర్తి స్థాయిలో విముఖంగా ఉన్నారా లేరా అన్నది తెలుసుకునే ప్రయత్నం ఏదైనా జరిగిందా అన్నది కూడా తెలియదు. వైసీపీ నేతలను జెండాలు పట్టి జనంలోకి వెళ్లమని పార్టీ అయితే ఆదేశాలు ఇచ్చింది. దాంతో మొక్కుబడిగానే నేతలు కూడా కదిలారు. దాంతోనే జనాలలో అయితే స్పందన లేదని అంటున్నారు. ప్రజలలో స్పందన ఉంటేనే ఆందోళనలు విజయవంతం అవుతాయి. అయితే ఏపీలో కూటమి ప్రభుత్వం మీద ప్రజలలో ఇంకా ఆశలు అలాగే ఉన్నాయని అంటున్నారు. వైసీపీ అధినాయకత్వం భావించినట్లుగా ఆరు నెలలలోనే వెల్లువలా వ్యతిరేక్త అయితే లేదని అంటున్నారు. సూపర్ సిక్స్ పేరిట ఇచ్చిన ఆరు హామీలలో రెండింటిని ప్రభుత్వం ఇప్పటికి నెరవేర్చింది. మిగిలిన హామీలను కూడా తీర్చే పనిలో ఉన్నట్లుగా కూటమి పెద్దలు చెబుతూ వస్తున్నారు. దాంతో వేచి చూసే ధోరణిలో ప్రజలు ఉన్నారు. ఈ సమయంలో ధర్నాలు అంటూ జనంలోకి వచ్చి వైసీపీ తనకు తానే పరీక్ష పెట్టుకుందా అన్నది కూడా ఒక ప్రశ్నగా ఉంది. ఏది ఏమైనా జనాలు లేని ఆందోళనలు మొక్కుబడి ధర్నాలు వైసీపీ గ్రాఫ్ ని ఇసుమంతైనా పెంచవు సరికదా ఇంకా దించుతాయని అంటున్నారు.

## అల్లు అర్జున్ అరెస్ట్ సమాధానాల కన్నా ప్రశ్నలనే ఎక్కువ రేకెత్తిస్తోంది

### పోతిన వెంకట మహేష్

**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తొక్కిసలాటలో ప్రాణం పోగొట్టుకున్న మహిళ పట్ల బాధ, వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతున్నాను. గతంలో తొక్కిసులాట వలన చనిపోవడం చూశాం. అలాగే సినిమా అభిమానులు పలువురు గతంలో కూడా ఇలా చనిపోయారు కానీ ఏనాడు వారు డైరెక్ట్ కారణంగా పరిగణించి అరెస్ట్ చేయలేదు. కానీ అల్లు అర్జున్ ని అరెస్ట్ చేసిన విధానం, అతన్ని మహిళ మరణానికి డైరెక్ట్ బాధ్యుడిని చేయడం వెనక కనిపించని శక్తులు, బలమైన కారణాలు ఉన్నాయేమో అనిపిస్తోందని ఆయన అన్నారు.

## తిరుమలగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు వైభవంగా ముగిసిన పవిత్రోత్సవాలు



**జగ్గయ్యపేట డిసెంబర్ 13 (వార్త ప్రభ)**మండలం తిరుమలగిరి గ్రామంలో వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు జరుగుచున్న పవిత్రోత్సవాల్లో చివరి రోజు అయిన శుక్రవారం పవిత్ర విసర్జన అనంతరం పూర్ణాహుతి కార్యక్రమాలతో పాటు లక్ష తులసి పూజ కార్యక్రమం ఆలయ ప్రధాన అర్చకులు తిరునగరి రామకృష్ణమమాచార్యులు వారిచే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కొమరగిరి రవీంద్ర భరద్వాజ్ దంపతులు పాల్గొన్నారు. మరియు మంగొల్లు వారిచే ఏకాహం నిర్వహించడం జరిగింది అని ఆలయ సహాయ కమిషనర్ మరియు కార్య నిర్వహణాధికారి ఎంకేటీఎన్ వరప్రసాద్ తెలియజేసియున్నారు

## తల్లి ప్రేమ గొప్పది



తల్లి ప్రేమ గొప్పది
మల్లెలా తెల్లనిది
ఉన్న దాని కన్నా
మిన్నగా ఉండునది
మచ్చ మాత్రముండదు
అచ్చంగా ముత్యము
పచ్చని పైరు విధము
స్వచ్ఛమైన కనకము
స్వార్థమే ఎరుగనిది
అర్థవంతమైనది
తీర్థాన్ని పోలినది
వ్యర్థమసలు కాదది
త్యాగానికి చిహ్నము
తల్లి ప్రేమ మాత్రము
జీవకోటికిలలోజి
వర్తించే సూత్రము
అమ్మ మనసు చల్లన
అమృతములా తీయన
ఆమె లేక వేదన
ఎక్కడుండు స్వాంతన!
రక్షణ ప్రాకారము
దొడ్డది మమకారము
అమ్మ కామధేనువు
ఆమెకు సాటి లేవు

**గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు,9966414580.

## కొత్తపేట నెహ్రూ బొమ్మ సెంటర్లో బాలాజీ టీ స్టాల్స్ పై అధికారులకు అంత ప్రేమేందుకో.....

■ ట్రాఫిక్ రద్దీ నియంత్రణ కోసం డివైడర్ కొంతమేరకు తొలిగించారు ■ ఈ రెండు టీ స్టాల్స్ వద్ద ద్విచక్ర వాహనాల అడ్డగోలుగా పార్కింగ్ నియంత్రణ ఏదీ ■ సైడ్ కాలువలు ఆక్రమించి పెట్టిన కిళ్ళీ బడ్డీలు అధికారుల అనధికార అనుమతులు?



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడలో మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు ఇటీవల సైడు కాలువల అక్రమ ఆక్రమణలుపై దృష్టి సారించారు. ఐతే అధికారులు ప్రాంతాలనుబట్టి వివక్షత చూపుతున్న తీరు పలు విమర్శలకు తావిస్తోంది. కొత్తపేట ఫైర్ స్టేషన్ సమీపంలో మురుగు కాలువలపై బండలు, నాపరాళ్లు,సిమెంట్ దిమ్మలు వేస్తున్నారని మురుగునీరు పారదలకు ఆటంకంగా ఉన్నాయని సిల్ట్ తీయడానికి అడ్డుగా ఉన్నాయని మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు చిట్టినగర్, వాగు సెంటర్, అలాగే నగరాల సీతామహాలక్ష్మీ అమ్మవారి ఆలయం ఎదురుగా ఉన్న షాపుల ఆక్రమణలు తొలిగించడానికి రణరంగం తలపించేలా చిన్న చిన్న ఆక్రమణలు ద్వంసం చేశారు. ఐతే కొత్తపేట నెహ్రూ బొమ్మ సెంటర్లో ఉన్న షాపులు, టీ స్టాల్స్ మురుగు కాలువలపై పక్కాగా టైల్స్ వేసి ఆక్రమించినా అధికారులు అలాంటి వారి ఆక్రమణలు జోలికి ఎందుకు వెళ్లడంలేదో మర్మమేంటో అధికారులకే తెలియాలి. గణపతి రావు రోడ్డుపై నెహ్రూ బొమ్మ సెంటర్లో మలుపుల్లో డివైడర్ కి రెండు వైపులా బాలాజీ టీ స్టాల్స్ ఉన్నాయి. ఇటు పంజా సెంటర్ వైపుకి సిటీ బస్సులు మలుపు తిరగాలన్నా బాలాజీ టీ స్టాల్ వద్ద పార్కు చేసిన ద్విచక్ర వాహనాల, ఆటోలు అడ్డుగా ఉంటున్నామని సిటీ బస్ డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెహ్రూ బొమ్మ సెంటర్లో ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం కోసం కార్పొరేటర్లు మహదేవు అప్పాజీరావు, మరుపిళ్ల రాజేష్ ల విజ్ఞప్తి మేరకు పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి చొరవతో డివైడర్ ని సైతం తొలిగించారు. ఐతే అత్యంత రద్దీని నియంత్రణ చర్యలు భాగంగా మూల మలుపులు లో ఆక్రమణల జోలికి అధికారులు పోకుండా ఎందుకు మిన్నకుంటున్నారనే విమర్శలు వచ్చిపడుతున్నాయి. పైగా మురుగు కాలువలు ఆక్రమించిన ఏకంగా బడ్డి కొట్టు ఏర్పాటు చేసినా మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు పట్టి పట్టనట్టుగా వున్నారు. పాపం ట్రాఫిక్ పోలీసులు మాత్రం ట్రాఫిక్ నియంత్రణ సమస్యల పరిష్కారం కోసం నానా తంటాలు పడుతున్నా.. ఈ ఆక్రమణలు అడ్డుగా ఉన్నాయనేది వారూ గ్రహించలేక పోతున్నారా?...వారే చెప్పాలి.

# రైతు సమస్యలపై ధర్నా

■ పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు ■ గైర్హాజరైన కృష్ణాజిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు పెర్ని




**మచిలీపట్నం డిసెంబరు 13 (వార్తా ప్రభ ప్రతినిధి )**అధికారంలోకి వస్తే అన్నదాతల సంక్షేమానికి కృషి చేస్తామని ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చిన కూటమి నేతలు.. గద్దెనెక్కిన అనంతరం ఆరు నెలలుగా రైతు సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారనీ పలువురు కృష్ణాజిల్లా వైఎస్ఆర్సిపి నాయకులు విమర్శించారు. కృష్ణాజిల్లా ముఖ్య కేంద్రమైన మచిలీపట్నంలో శుక్రవారం ఉదయం అన్నదాతలకు అండగా వైఎస్సార్సీపీ నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ నిరసన కార్యక్రమానికి జిల్లాలోని మాజీ ఎమ్మెల్యేలు వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు హాజరయ్యారు. మాజీ మంత్రి మచిలీపట్నం మాజీ శాసనసభ సభ్యులు పెర్ని నాని గైర్హాజరయ్యారు స్థానిక రోడ్లు భవనాల శాఖ అతిథి గృహం వద్ద ఉదయం 9 గంటల నుంచి కృష్ణాజిల్లా నలుమూలల నుంచి వైయస్సార్సీపీ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జీలు, రైతులు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. వీరంతా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ సమీపంలోని గాంధీజీ విగ్రహం నుంచి భారీ ర్యాలీగా కలెక్టరేట్ ప్రధాన ముఖ ద్వారం వద్దకు చేరుకున్నారు. అక్కడ రైతు వ్యతిరేక ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ పలువురు నాయకులు ప్రసంగించారు. అనంతరం రైతుల సమస్యలపై కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ కు వినతి పత్రం సమర్పించారు. తొలుత ఈ ధర్నాలో పాల్గొన్న అవనిగడ్డ మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్, పామర్రు మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్, పెడన నియోజవర్గం వైయస్సార్సీపి ఇంచార్జ్ ఉప్పాల రాము పాల్గొని రైతులను ఉద్దేశించి ప్రసంగించారు.' అన్నదాతలు కూటమి పాలనలో అడుగడుగునా దగా పడుతున్నారని అధికారంలోకి వస్తే అన్నదాతల సంక్షేమానికి కృషి చేస్తామని ఎన్నికల సమయంలో హామీలు గుప్పించిన కూటమి నేతలు.. గద్దెనెక్కిన అనంతరం ఆరు నెలలుగా వారి సంక్షేమాన్ని విస్మరించారన్నారు. 'అన్నదాతా సుఖీభవ' పేరిట పంట సాగుకు పెట్టుబడి సాయం చేస్తామన్న హామీ ఆచరణకు నోచుకోలేదని, ఉచిత పంటల బీమా, పంట నష్ట పరిహారానికి మంగళం పాడారన్నారు. రైతు భరోసా కేంద్రాలను నిర్వీర్యం చేశారని ధాన్యం కొనుగోళ్లలో దళారులు చొరబడి దగా చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. అలాగే పండించిన పంటలకు గిట్టుబాటు ధర దక్కక.. దక్కిన ధరకే రైతులు తెగనమ్ముకోవాల్సిన దుస్థితి తలెత్తిందని వైయస్సార్ సిపి నాయకులు ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు.

## తోట వారి జన్మదిన వేడుకలు పాల్గొన్న డాక్టర్ ఆకు పార్టీ వెంకటేష్




**కనిగిరి డిసెంబర్ 13 వార్తా ప్రభ ప్రతినిధి**కనిగిరి నియోజకవర్గం సిఎస్ పురం పట్టణ వాస్తవ్యులు, కాపు నాయకులు తోట అశోక్ నాయుడు కుమార్తె మోక్షిత ప్రథమ జన్మదిన వేడుకలు కొమరోలు లో శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలలో పామూరు 2 వ ఎంపీటీసీ, ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ పాల్గొని చిరంజీవి మోక్షితను అక్షింతలతో ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయిన రాయుడు, తోట చిన్న, హజరత్ నాయుడు, ఆఫ్రిది, ఆదినారాయణ రెడ్డి, రామ్మూర్తి బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొని చిరంజీవి మోక్షితను అక్షింతలతో ఆశీర్వదించారు.

## ఎంపి కేశినేని శివనాథ్ కి వినతి పత్రం అందజేసిన ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ సౌతిండియా అధ్యక్షుడు

### గన్నవరం విమానాశ్రయానికి ఎన్‌టీఆర్–రామోజీ అంతర్జాతీయ విమానాశ్రయం పేరు పెట్టాలని విజ్ఞప్తి



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ విమానాశ్రయానికి ఎన్‌టీఆర్–రామోజీ అంతర్జాతీయ విమానాశ్రయం పేరు పెట్టాలని ఎడిటర్స్ గిల్డ్ సౌతిండియా అధ్యక్షుడు జి.దీక్షా ప్రసాద్ విజయవాడ విమానాశ్రయం ఎయిర్ పోర్ట్ అడ్వజరీ కమిటీ వైస్ చైర్మన్, ఎంపి కేశినేని శివనాథ్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఎడిటర్స్ గిల్డ్ సౌతిండియా (ఈ.జి.ఎస్) అధ్యక్షుడు జి.దీక్షా ప్రసాద్ నేతృత్వంలో ఈజిఎస్ సభ్యులు శుక్రవారం గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో ఎంపి కేశినేని శివనాథ్ ను కలిశారు. ఉమ్మడి కృష్ణ



జిల్లాకు చెందిన తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకుడు, తెలుగువాడి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు, తెలుగు జర్నలిజానికి దేశ వ్యాప్తంగా గుర్తింపు తీసుకువచ్చిన ఈనాడు అధినేత చెరుకూరి రామోజీరావు పేర్లు కలిపి పెడితే స్ఫూర్తి దాయకంగా వుంటుందని, ఈ మేరకు ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ సౌతిండియా ఇటీవల ఒక తీర్మానం చేసినట్లు తెలిపారు. ఈ ప్రతిపాదన పై ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర పౌరవిమానాయన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు కలిసి వినతి పత్రాలు అందజేసినట్లు తెలిపారు. ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ సౌతిండియా అధ్యక్షుడు దీక్షా ప్రసాద్ చేసిన అభ్యర్థనను పరిశీలిస్తానని ఎంపి కేశినేని శివనాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఎల్. అశోక్, కోశాధికారి జి.తరుణ్ తేజ, ఎగ్జిక్యూటివ్ కమిటీ బి.జి.గౌడ, పి.బాబ్జీ, ఎమ్.షణ్ముగం పాల్గొన్నారు.

## బెజవాడ కనకదుర్గమ్మ కి బంగారు సూత్రాలు బహుకరణ



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 13 (వార్తా ప్రభ ప్రతినిధి)**ఇంద్రకీలాద్రిపై వెలసినశ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల కు హెచ్ బి కాలనీ, వైజాగ్ కు చెందిన



దాత ఏ వి శ్రీనివాస్ మరియు కుటుంబసభ్యులు శ్రీ అమ్మవారి అలంకరణ నిమిత్తం 25 గ్రాములు బరువు కలిగిన రెండు బంగారు సూత్రాలు ను ఆలయ అధికారులను కలిసి శుక్రవారం విరాళముగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు దాత కుటుంబం నకు అమ్మవారి దర్శనం కల్పించి, వేదపండితులుచే వీరికి వేదార్వచనం చేసి అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం మరియు చిత్రపటం అందజేశారు.

## ఇగ్నోజనవరి 2025 సెషన్ ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వ విద్యాలయంలో జనవరి 2025 నుంచి ప్రారంభమయ్యే విద్యాసంవత్సరానికి ఆన్ లైన్ ద్వారా పోస్ట్ గ్రాడ్యుయేట్, డిగ్రీ, డిగ్రీ ఆనర్స్, పీ.జీ. డిప్లొమా, డిప్లమా మరియు సర్టిఫికెట్ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు విజయవాడ ప్రాంతీయ కేంద్రం సీనియర్ రీజనల్ డైరెక్టర్ డాక్టర్ డి. ఆర్. శర్మ శుక్రవారం పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవడానికి ఆఖరు తేదీ 31 జనవరి, 2025 అని తెలిపారు. పీ.జి రెండవ సంవత్సరం, డిగ్రీ రెండవ, మూడవ సంవత్సరం మరియు సెమిస్టర్ విధానం లో చదివేవిద్యార్థులు రీ-రిజిస్ట్రేషన్ ఫీజును ఆన్లైన్ ద్వారా 31 జనవరి, 2025 వరకు చెల్లించవచ్చని, ఇతర వివరాలకుఇగ్నో వెబ్ సైట్ ని గాని లేదా కొత్తపేటలోని హిందూ హైస్కూల్ ప్రాంగణంలో గల ఇగ్నోప్రాంతీయ కేంద్రాన్ని స్వయంగా గాని లేదా 0866-2565253 ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదించవచ్చుఅని తెలియచేశారు.

## కృష్ణా తరంగ్ ఛాంపియన్ కేబీఎన్ కళాశాల






**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి )**గత మూడు రోజులుగా పాతబస్తీలోనే కేబీఎన్ కళాశాలలో కృష్ణ యూనివర్సిటీ నిర్వహిస్తున్న కృష్ణ తరంగ్ ఓవరాల్ ఛాంపియన్షిప్ కేబీఎన్ కాలేజీ సొంతం చేసుకుంది. గత మూడు రోజులపాటు ఆహ్లాదకర వాతావరణంలో విద్యార్థుల కేరింతల నడుమ సాగిన వివిధ రకాల పోటీలలో యూనివర్సిటీ స్థాయిలో కేబీఎన్ కళాశాల విన్నర్ గా నిలిచింది. ద్వితీయ స్థానం పి బి సిద్ధార్థ కళాశాల, తృతీయ స్థానం పీపీ సిద్ధార్థ మహిళ కళాశాల నిలిచినట్లు కృష్ణ యూనివర్సిటీ రెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ బసవేశ్వరరావు, కృష్ణ తరంగ్ కార్యక్రమం కన్వీనర్ ప్రొఫెసర్ కోటేశ్వరరావు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 16 కళాశాలల నుంచి విద్యార్థులు పాల్గొనగా 27 రకాల అంశాలలో పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. కేబీఎన్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ తూనికుంట్ల శ్రీనివాసరావు, ఎస్ కే పి వి హిందూ హైస్కూల్స్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి డాక్టర్ వి నారాయణ రావు, కేబీఎన్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.కృష్ణవేణి, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, డాక్టర్ కే రామకృష్ణ తదితరులు పాల్గొని విజేతలను అభినందించారు.

## కోంలి దివిజ ఓణీల ఫంక్షన్ లో పాల్గొన్న యార్ల గడ్డ, బోడే, గద్దె, కాకొల్లు,దారపనేని



**కనిగిరి డిసెంబర్ 13 వార్తా ప్రభ ప్రతినిధి** కోనేరు నాగేశ్వరరావు, సతీమణి విజయశ్రీ దంపతుల మనవరాలు, గౌతమ్, సతీమణి హారికల కుమార్తె కోంలి దివిజ ఓణీల కార్యక్రమం శుక్రవారం విజయవాడలోని కానూరు అన్నే వారి కళ్యాణ మండపంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ ఓణీల కార్యక్రమంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకటరావు, పెనమలూరు శాసనసభ్యులు బోడే ప్రసాద్, విజయవాడ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ రావు లు పాల్గొని చిరంజీవి కోంలి దివిజను అక్షింతలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సిరిపురం కాగజ్ నగర్ మాజీ శాసనసభ్యులు కోనేరు కోనప్ప, మధువన్ గ్రూప్ ఆఫ్ హొటల్స్ ఎండి కాకోల్లు నాగేశ్వరరావు, వడ్లమూడి నాగేంద్రబాబు, దుగ్గినేని వెంకట్ పలువురు బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొని అక్షింతలతో కోంలి దివిజను అక్షింతలతో ఆశీర్వదించారు.

# శాంతియుత నిరసనపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపడం హేయం

## వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త మల్లాది విష్ణు

**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** 'అన్నదాతకు అండగా వైఎస్సార్ సీపీ' కార్యక్రమంలో భాగంగా రైతులతో కలిసి కలెక్టరేట్ కు బయలుదేరిన వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణుని శుక్రవారం పోలీసులు ఇంటివద్దనే అడ్డుకున్నారు. దీంతో లబ్బీపేటలోని తన నివాసం వద్దనే రైతులతో కలిసి రెండు గంటల పాటు ఆయన శాంతియుత నిరసన తెలియజేశారు. రైతాంగాన్ని ఈ ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలంటూ నినాదాలు చేశారు. ప్రజాసమస్యలపై పోరాడుతున్న వారిని ఈ ప్రభుత్వం అక్రమంగా నిర్బంధిస్తోందని ఈ సందర్భంగా మల్లాది విష్ణు ఆరోపించారు. రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం ఇచ్చేందుకు వారం రోజుల క్రితమే అనుమతి కోరగా.. ఇప్పటివరకు పోలీస్ శాఖ స్పందించలేదన్నారు. అనుమతి ఇవ్వకపోవడానికి గల కారణాలను కూడా కనీసం తెలియజేయలేదన్నారు. రైతులను అడ్డుకునేందుకు మాత్రం వందల మంది పోలీసులను ఈ ప్రభుత్వం పంపిస్తోందని దుయ్యబట్టారు. మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా..? నిరంకుశత్వంలో ఉన్నామా..? అని ధ్వజమెత్తారు. అదే గత వైసీపీ ప్రభుత్వంలో అక్షరాల రూ. లక్షా 90 వేల కోట్లు డీబీటీ ద్వారా నేరుగా రైతులకు లబ్ధి చేకూర్చడం జరిగిందని గుర్తు చేశారు. కానీ ఈ ప్రభుత్వం ఇస్తామన్న రూ. 20 వేల పెట్టుబడి సాయం కూడా ఇప్పటివరకు అందించలేదని విమర్శించారు. చివరకు తెలుగుదేశం ప్రజాప్రతినిధులే డీఆర్సీ సమావేశంలో రైతాంగ సమస్యలపై గళం విప్పుతున్నా.. ప్రభుత్వంలో కనీస చలనం లేదని నిప్పులు చెరిగారు. వాట్సప్ లో హాయ్ అని సందేశాన్ని పంపిస్తే చాలు ధాన్యం మొత్తం కొనుగోలు చేస్తామన్న మంత్రి ఏమయ్యారని విష్ణు ప్రశ్నించారు. ఈ ప్రాంత రైతులు 1061, 1262, 1318, 1224 రకాల వరిని సాగుచేయగా.. మిల్లర్లు 1061 రకం తప్ప మిగతా వాటిని కొనుగోలు చేయడం లేదన్నారు. ప్రభుత్వం కొనుగోలు చేస్తామని చెప్పి విత్తనాలు అందించడంతోనే రైతులు ఈ రకాలను పండించారని.. ఇప్పుడు కొనుగోలు చేయకపోవడం అన్నదాతలను ఇబ్బందులకు గురి చేయడం కాదా..? సమాధానం చెప్పాలన్నారు. మరోవైపు కర్నూలు జిల్లా పత్తికొండలో వ్యాపారులు కిలో టమాటా రూపాయి, అంతకంటే తక్కువ చెప్పడంతో.. రైతులు పంటను నేలపై పారబోసిన సంఘటన కలిచివేసిందన్నారు. అయినా కూడా రైతు కంట కన్నీరు ఈ ప్రభుత్వానికి పట్టడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.



**రైతులను ప్రభుత్వం అవమానిస్తోంది** వ్యవసాయంతోనే అభివృద్ధి జరిగిపోదంటూ రైతన్నలను ఈ ప్రభుత్వం అవమానిస్తోందని మల్లాది విష్ణు ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నదాతల కన్నీళ్లకు సమాధానం చెప్పే సమయం కూడా ఈ ప్రభుత్వానికి లేకపోవడం బాధాకరమన్నారు. గతంలోనూ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రైతులను చంద్రబాబు నిలువునా మోసగించారని విమర్శించారు. వ్యవసాయ రుణాలు రూ.87,612 కోట్లు బేషరతుగా మాఫీ చేస్తామని చెప్పి వంచించడంతో.. అప్పులపాలై అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకున్నారని గుర్తుచేశారు. చివరకు గత చంద్రబాబు ప్రభుత్వం పెట్టిన రూ. వెయ్యి కోట్ల ధాన్యం బకాయిలు కూడా తర్వాత వచ్చిన వైఎస్ జగన్ ప్రభుత్వం చెల్లించిందని చెప్పారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికి మించి సంక్షేమం అమలు చేస్తామని పదేపదే ప్రగల్భాలు పలికిన కూటమి నేతలు.. తీరా అధికారంలోకి వచ్చాక సగం కూడా అమలు చేయలేకపోవడం సిగ్గుచేటన్నారు. తక్షణమే రైతులకు పెట్టుబడి సాయం అందించాలని డిమాండ్ చేశారు. సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చాలని.. ధాన్యానికి కనీస మద్ధతు ధర ఇవ్వాలని పేర్కొన్నారు. దళారీ వ్యవస్థను తొలగించాలని.. తడిసిన, రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సూచించారు. తేమ పేరుతో రైతులను ఇబ్బంది పెట్టడం మానుకోవాలని కోరారు. ఉచిత పంటల బీమాను పునరుద్ధరించాలని, అన్నదాతకు అదనపు భారం మోపే చర్యలను మానుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల పట్ల ప్రభుత్వ వైఖరి ఏమిటో విజన్-2047 డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యమంత్రి స్పష్టంగా తెలియజేయాలన్నారు. లేనిపక్షంలో ప్రభుత్వం దిగివచ్చేవరకూ వైఎస్సార్ సీపీ పోరాటం చేస్తూనే ఉంటుందని తెలియజేశారు. మరోవైపు మూతపడిన ల్యాంకో పవర్ ప్లాంట్ హైటెన్షన్ ట్రాన్స్ మిషన్ టవర్ల మార్పిడి పేరుతో జక్కంపూడిలో రైతులు, ప్రజల ఆస్తులను ఛిన్నాభిన్నం చేస్తున్నారని మల్లాది విష్ణు దుయ్యబట్టారు. రైతులకు కనీస సమాచారం ఇవ్వకుండా, వారి అభిప్రాయాలను తెలుసుకోకుండా ఏ విధంగా వారి భూముల్లో తవ్వకాలు జరుపుతారని ప్రశ్నించారు. అనంతరం పోలీసులు మల్లాది విష్ణుని అరెస్ట్ చేసి స్టేషన్ కు తరలించారు. కార్యక్రమంలో వైసీపీ కార్పొరేటర్లు యరగొర్ల తిరుపతమ్మ శ్రీరాములు, అలంపూర్ విజయలక్ష్మి, ఎండి షాహినా సుల్తానా హాఫీజుల్లా, ఇసరపు దేవీ రాజారమేష్, బంకా భాస్కర్, కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ అలీమ్, డివిజన్ ఇంఛార్జిలు, కోఆర్డినేటర్లు, రైతులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలు అక్రమ రవాణా అరికడదాం

## కిశోర వికాస కార్యక్రమంలో సిడిపిఓ



**మచిలీపట్నం డిసెంబరు 13 (వార్తా ప్రభ ప్రతినిధి)**బాల్య వివాహాలు తో పాటు మహిళల అక్రమ రవాణా ను అరికడదాము అని మచిలీపట్నం సిడిపిఓ కే గ్లోరీ అన్నారు. మండల స్థాయి కిషోర్ వికాసం కార్యక్రమం శుక్రవారం నాడు స్థానిక కార్యాలయంలో జరిగింది. మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేందుకు ఉపాధి అవకాశాలు కలిగిన వృత్తి విద్యా కోర్సులను అభ్యసించాలన్నారు. అలాగే లైంగిక వేధింపుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కూడా సిడిపిఓ పిలుపునిచ్చారు. ఈ విషయాలపై గ్రామస్థాయిలోని అధికారులకు శిక్షణ ఇచ్చారు. అలాగే సంపూర్ణ పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం వల్ల కూడా వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించుకోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏపిఎం సత్యనారాయణ ఎప్రాయామ్ వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటివ్ ఆర్చిష్ట జూనియర్ కాలేజీ లెక్చరర్ విజయ శ్రీ యోగ మాస్టర్ మల్లికార్జునరావు పోలీస్ డిపార్ట్మెంట్ శక్తి టీం వారు వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చారు. వీరితో పాటు గ్రామస్థాయిలో ఉన్న వెల్ఫేర్ అసిస్టెంట్లు మహిళా పోలీసులు హై స్కూల్ ఉపాధ్యాయులు అంగన్వాడీ కార్యకర్తలు మండల సూపర్వైజర్ లు కృష్ణకుమారి విజయ కుమారి లక్ష్మి మాలతీ దేవి తదితరులు పాల్గొన్నారు.

# కక్ష దారులు లోక్ అదాలత్ ను సద్వినియం చేసుకోవాలి



**జగ్గయ్యపేట డిసెంబర్ 13 (వార్తప్రభ)**ఇరు వర్గాలు రాజీ పడటం వలన ఇద్దరూ గెలుస్తారని సమయం వృధా కాకుండా ఉంటుందని ప్రిన్సిపల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కొరుకొప్పుల శ్రావణి, అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ మైలభక్తుల శోభారాణి అన్నారు. మండల లీగల్ సర్వీస్ వారి ఆధ్వర్యంలో శనివారం జరిగే లోక్ అదాలత్ కార్యక్రమంపై న్యాయవాదులతో పట్టణంలోని కోర్టులో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జిల్లా కోర్టు వారి ఆధ్వర్యంలో ప్రతి వంద రోజులకు జరిగే లోక్ అదాలతో కార్యక్రమం విజయవంతం చేయాలని అన్నారు. కేసులో రాజీ పడటం వలన ఇద్దరు స్నేహపూర్వకంగా కలిసి ఉంటారని అన్నారు. కోర్టులో కేసు వలన తీర్పు వచ్చేంతవరకు ఉంటే ఒక్కరే గెలుస్తారని. అదే రాజి అయితే ఇద్దరూ గెలుస్తారని అన్నారు. మధ్యవర్తుల ద్వారా కేసును రాజీ పడే విధంగా ప్రయత్నం చేయాలని అన్నారు. ఒకరిపై ఒకరు పోటీ తత్వంతో కోర్టు చుట్టూ తిరిగితే సమయం వృధా అవ్వటమే వృధా కాకుండా ఆర్థికంగా నష్టపోతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సెక్రటరీ దామాల సంతోష్, అసిస్టెంట్ గవర్నమెంట్ న్యాయవాది టి ఎల్ నరసింహారావు, న్యాయవాదులు కే శ్రీనివాసరావు, బూడిద నరసింహారావు, పి జగ్జీవన్ రావ్, బొడ్డు శ్రీధర్, మాతంగి నరేష్, జుజ్జువరపు అశోక్, మహంతి, పల్లపు రవికుమార్, కరిశ రత్నబాబు, అంకమ్మరాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకిచ్చిన హామీలు అమలు చేయాలి

## రైతులకు కష్టం దళారులను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం

## వైసీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 13 (వార్తా ప్రభ ప్రతినిధి):**- ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి దమ్ము, ధైర్యం ఉంటే రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేసి తీరాలని వైసీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్ డిమాండ్ చేశారు. విజయవాడ కలెక్టరేట్ వద్ద శుక్రవారం 'అన్నదాతకు అండగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ' కార్యక్రమం నిర్వహిస్తున్న



దేవినేని అవినాష్, నందిగామ మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన రావు, షేక్ ఆసీఫ్ మరో 18 మంది వైసీపీ నాయకులను పోలీసులు అరెస్టు చేసి ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ కు తరలించారు. విషయం తెలుసుకున్న స్థానిక వైసీపీ శ్రేణులు పోలీస్ స్టేషన్ కు తరలివచ్చారు. అరెస్టయిన అవినాష్ తదితర నేతలను ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, వైసీపీ జగ్గయ్యపేట నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు పరామర్శించారు. వైసీపీ శ్రేణులతో పోలీస్ స్టేషన్ ప్రాంగణం నిండిపోయింది. మధ్యాహ్నం మూడు గంటలకు నేతలను పోలీసులు విడుదల చేశారు. స్టేషన్ నుంచి నాయకులు, శ్రేణులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ స్థానిక శక్తి నగర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అవినాష్ మీడియాతో మాట్లాడుతూ రైతులకు ఏడాదికి రూ.20 వేలు ముందస్తు సాయం అందిస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల బడ్జెట్ సమావేశాల్లో రైతుల గురించి మాట్లాడకపోవడం బాధాకరమన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ధాన్యం క్వింటాలుకు రూ.1700 మద్దతు ధర పలికితే, ఈ ప్రభుత్వంలో దళారులు రూ.1300 చెల్లిస్తున్నారని విమర్శించారు. రైతుల జీవితాలను నాశనం చేసే విధంగా కూటమి ప్రభుత్వం దళారులను ప్రోత్సహిస్తుందని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం రైతులకు అండగా నిలిస్తే, కూటమి ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని దుయ్యబట్టారు. రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని శాంతియుతంగా పోరాటం చేస్తుంటే కూటమి ప్రభుత్వం వైసీపీ నేతలను, మహిళలను అన్యాయంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించిందని మండిపడ్డారు. వైసీపీ నాయకులు ఏం తప్పు చేశారని రౌడీలు, గూండాలు, నేరస్థుల్లాగా పోలీసులు రోడ్డుపై అరెస్టు చేశారని ప్రశ్నించారు. పోలీసులు కూటమి ప్రభుత్వ కార్యకర్తల్లా పనిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్ పర్సన్ గరికపాటి శ్రీదేవి, మాజీ ఎమ్మెల్యేలు మొండితోక జగన్మోహన రావు, మల్లాది విష్ణు, వైసీపీ మైలవరం నియోజకవర్గ మాజీ సమన్వయకర్త సర్నాల తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యసభకు నూతనంగా ఎన్నికైన సానా సతీష్ కి శుభాకంక్షలు తెలిపిన ఎంపి కేశినేని శివనాథ్



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తెలుగుదేశం పార్టీ రాజ్య సభ సభ్యుడిగా నూతనంగా ఎన్నికైన సానా సతీష్ మర్యాదపూర్వకంగా ఎంపి కేశినేని శివనాథ్ ను శుక్రవారం గురునానక్ కాలనీలోని ఆయన కార్యాలయంలో కలిశారు. రాజ్యసభ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సానా సతీష్ కి ఎంపి కేశినేని శివనాథ్ శుభాకాంక్షలు తెలపటంతో పాటు శాలువాతో సత్కరించి శ్రీ వెంకటేశ్వర స్వామి పత్రిమను బహుకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ కోశాధికారి దండమూడి శ్రీనివాస్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ (అన్న), టిడిపి రాష్ట్ర నాయకులు మాదిగాని గురునాథం, టిడిపి నాయకులు సూరపనేని సురేష్ పాల్గొన్నారు.

# పేర్ని నాని సతీమణి ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు



**మచిలీపట్నం డిసెంబరు 13 (వార్తా ప్రభ ప్రతినిధి)** పేర్ని నాని సతీమణిని అరెస్ట్ నుంచి తప్పించటానికి కృష్ణా జిల్లా కోర్టులో ముందస్తు బెయిల్ కోసం శుక్రవారం పిటిషన్ దాఖలు చేసినట్లుగా తెలుస్తుంది. పేర్ని జయసుధ పేరుపై ఉన్న గోడౌన్ లో జరిగిన బియ్యం అవకతవకలపై పౌర సరఫరాల శాఖాధికారులు వేగంగా అడుగులు వేస్తున్నారు. గోడౌన్ యాజమాన్యం పై క్రిమినల్ కేసు నమోదవటంతో ఆరెస్టు నుంచి తప్పించుకోవడానికి జయసుధ కృష్ణా జిల్లా కోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసారు. రాష్ట్రంలో న్యాయశాస్త్రం మీద మంచి పట్టు ఉన్న న్యాయవాది కేసును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని వాదిస్తున్నట్లుగా తెలుస్తుంది. ఈ ముందస్తు బెయిల్ పిటిషన్ పై కృష్ణా జిల్లా కోర్టులో సోమవారం వాదనలు జరిగే అవకాశం ఉం

# స్వర్ణాంధ్ర@2047 విజన్ కార్యక్రమమ బందోబస్త్ ను స్వయంగా పరిశీలించిన రాష్ట్ర డి.జి.పి. శ్రీ.హెచ్ ద్వారకా తిరుమలరావు.

## అదునాతన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకుని బందోబస్తు నిర్వహణపై డి.జి.పి.కి వివరించిన ఎన్.టి.ఆర్. జిల్లా నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు

**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ ఇందిరా గాంధి మున్సిపల్ స్టేడియం లో శుక్రవారం జరిగిన స్వర్ణాంధ్ర ఏ2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ , ఇతర మినిస్టర్లు, ఎం.పి.లు, ఎం.ఎల్.ఏ.లు మరియు అధిక సంఖ్యలో ప్రముఖులు, ప్రజలు పాల్గొంటున్న నేపధ్యంలో నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు నేతృత్వంలో ఎక్కడా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా అత్యంత పకడ్బందీగా పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ బందోబస్త్ నందు శాంతి భద్రతల నేపధ్యంలో స్టేడియంలోనికి వెళ్ళు వారిని క్షుణ్ణంగా పరిశీలించిన తరువాత మాత్రమే లోనికి పంపడం జరిగింది. అదేవిధంగా అన్ని శాఖల వారితో సమన్వయం చేసుకుని ఎక్కడా తొక్కిసలాట జరుగకుండా వచ్చిన వారికి కేటాయించిన ప్రదేశాలలో కూర్చునే విధంగా చేయడం జరిగింది. అదేవిధంగా ట్రాఫిక్ పరంగా ముఖ్య ప్రాంతాలలో మరియు ముఖ్య జంక్షన్ లలో ఎక్కడా ట్రాఫిక్ అంతరాయాలు కలుగకుండా ఉండేందుకు మరియు కార్యక్రమానికి విచ్చేసిన వారి వాహనాలను నిర్ణిత ప్రదేశాలలో పార్క్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. అదేవిధంగా బందోబస్తు ఏర్పాట్లలో సిబ్బంది ఎక్కడా అలసత్వం ప్రదర్శించకుండా ఉండేందుకు ఈ కార్యక్రమాన్ని అధికారులు స్వయంగా పర్యవేక్షించడం జరిగింది. పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు వినూత్నంగా లైవ్ డ్రోన్ కెమెరాలు ఆధునాతన కెమెరాల ద్వారా పూర్తి కార్యక్రమాన్ని స్టేడియంలో ఏర్పాటు చేసిన మినీ కమాండ్ కంట్రోల్ (ఫాల్కాన్ వాహనం) ద్వారా పర్యవేక్షిస్తూ బందోబస్తు నిర్వహణలో ఎప్పటికప్పుడు అధికారులకు మరియు సిబ్బందికి తగు సూచనలు అందిస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో కీలకంగా వ్యవహరించారు. ఈ నేపధ్యంలో రాష్ట్ర





డి.జి.పి.శ్రీ సి.హెచ్ ద్వారకా తిరుమలరావు ఐ.పి.ఎస్.గారు స్వర్ణాంధ్ర ఏ2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమ బందోబస్త్ ఏర్పాట్లను స్వయంగా పరిశీలించడం జరిగింది. ఈ క్రమంలో స్టేడియం పరిసర ప్రాంతాలను పరిశీలించి అనంతరం స్టేడియంలో ఏర్పాటు చేసిన మినీ కమాండ్ కంట్రోల్ (ఫాల్కాన్ వాహనం) నుండి పార్కింగ్ ప్రదేశాలు, ట్రాఫిక్ మళ్ళింపులు, రూట్ బందోబస్త్, ట్రాఫిక్ బందోబస్త్ స్టేడియం పరిసర ప్రాంతాలలో ఏర్పాటు



చేసిన బందోబస్త్ గురించి నగర పోలీస్ కమీషనర్ గారు వివరించగా డి.జి.పి గారు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసారు. అనంతరం స్వర్ణాంధ్ర ఏ2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కీలకంగా వ్యవహరించిన పోలీస్ అధికారులను అభినంధించారు మరియు టెక్నాలజీని వినియోగించుకుని స్మార్ట్ గా మరియు పకడ్బందీగా బందోబస్త్ ఏర్పాటు చేసినందుకు పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డి.జి.పి. సి.హెచ్ ద్వారకా తిరుమలరావుతో పాటు, పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, ఐ.జి.లు జి.వి.జి. అశోక్ కుమార్, శ్రీ రవి ప్రకాష్ , డి.ఐ.జి.లు గోపినాద్ జెట్టి, సి.హెచ్. విజయరావు, కమాండెంట్ కే.వి.మురళీకృష్ణ, మల్లికా గార్గ్ , మరియు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# తుఫాన్ కు మండలంలో పొంగి ప్రవహిస్తున్న కాలువలు..!!

**డక్కిలి. డిసెంబరు 13 (వార్తా ప్రభ ప్రతినిధి)**తిరుపతి జిల్లా, డక్కిలి మండలంలో గత రెండు రోజుల నుండి తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు మండలంలోని చెరువులన్నీ జలకలను సంతరించుకున్నాయి,వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి,గురువారం ఒకే రోజే 134.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది,ఈ సందర్భంగా డక్కిలి తహసిల్దార్ ఎం.శ్రీనివాసులు మండలంలో పర్యటించారు, మాటుమడుగులోని కైవల్య నది బ్రిడ్జిపై సుమారు అయిదు అడుగులు వరద నీరు ప్రవహిస్తుంది అక్కడ చేరుకున్న తహసిల్దార్ బ్రిడ్జి పై రాకపోకలను నిలుపుదల చేశారు,

## ఇది ఏం చేస్తుందిలే అనుకునేరు.. పొట్ట గుట్టలా ఉన్నా కరగాల్సిందే.. ఇంకా డబుల్ బెనిఫిట్స్..



వాస్తవానికి నెయ్యిలో విటమిన్ ఎ,డి,ఇ,కె పుష్కలంగా ఉన్నాయి.. ఇవి సాధారణ మానవ కణాల పెరుగుదల, పనితీరును నిర్ధారించడంలో కీలకమైనవి. అంతేకాకుండా.. యాంటీఆక్సిడెంట్లు కూడా ఉన్నాయి.. ఇది ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుంచి రక్షిస్తుంది.నెయ్యి శరీరంలోని కొవ్వును తగ్గించడంలో సహాయపడుతుంది.. ఇదొక్కటే కాదు, ఆరోగ్య పరంగా అనేక ఇతర ప్రయోజనకరమైన అంశాలు ఉన్నాయని పోషకాహార నిపుణులు పేర్కొంటున్నారు. అధికంగా బరువు పెరగడం లేదా ఊబకాయం అనేది చాలా మందికి ఆందోళన కలిగిస్తుంది. చాలా సందర్భాలలో, ఇతర వ్యాధుల ప్రమాదం కూడా పెరుగుతుంది.. స్థూలకాయం వల్ల ముఖ్యంగా మధుమేహం, గుండె జబ్బులు, అధిక రక్తపోటు, ఆస్టిటిస్, నిద్ర సమస్యలు పెరుగుతాయి. శారీరక సమస్యలే కాకుండా మానసిక అలసట, న్యూనతా భావంతో మానసిక ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. దీంతో జీవితం మొత్తం ఆందోళనతో నిండిపోతుంది.. ఆయాసం తోపాటు చర్మ సమస్యలు కూడా కనిపిస్తాయి. అయితే.. ఇలాంటి ఎన్నో సమస్యలను నెయ్యి దూరం చేస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు..వాస్తవానికి నెయ్యిలో విటమిన్ ఎ,డి,ఇ,కె పుష్కలంగా ఉన్నాయి.. ఇవి సాధారణ మానవ కణాల పెరుగుదల, పనితీరును నిర్ధారించడంలో కీలకమైనవి. అంతేకాకుండా.. యాంటీఆక్సిడెంట్లు కూడా ఉన్నాయి.. ఇది ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుంచి రక్షిస్తుంది.అయితే.. శరీరంలోని అధిక కొవ్వును పోగొట్టుకోవడానికి ప్రయత్నించే వారికి ఆహారంలో నెయ్యి చేర్చడం ప్రయోజనకరంగా ఉంటుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక వీడియో సందేశంలో, పోషకాహార నిపుణురాలు నమామి అగర్వాల్.. బరువు తగ్గడానికి పలు సూచనలు చేశారు.. నెయ్యిలో బరువు తగ్గడానికి, కొవ్వు తగ్గడానికి సహాయపడే మంచి కొవ్వులు ఉన్నాయని పేర్కొన్నారు..సహజంగానే ఐ ప్రశ్న తలెత్తవచ్చు.. నెయ్యిలో కొవ్వు మొత్తం చాలా ఎక్కువగా ఉంటుంది. అలా అయితే, శరీరంలో కొవ్వును తగ్గించడం సాధ్యమేనా? పోషకాహార నిపుణురాలు నమామి ప్రకారం.. నెయ్యి కొవ్వు తగ్గడానికి సహాయపడుతుంది.. నెయ్యి పోషకాహార పవర్ హౌస్ గా పేర్కొనడంతోపాటు.. దాని వల్ల కలిగే ప్రయోజనాలను కూడా చెప్పారు..నమామి ప్రకారం.. నెయ్యి తీసుకోవడం వల్ల శరీర జీవక్రియ మెరుగుపడుతుంది. ఇది కొవ్వును శక్తిగా మార్చడంలో సహాయపడుతుంది. జీర్ణక్రియను మెరుగుపరచడంలో నెయ్యి కూడా సహాయపడుతుంది. బరువు సమతుల్యతకు ఇది చాలా ముఖ్యమైన భాగం. నెయ్యి తీసుకుంటే.. ఎక్కువ సేపు ఆకలి వేయదు. మీరు దీనితో సంతృప్తి చెందవచ్చు.నెయ్యితో కాఫీ కలుపుకోవచ్చు.. ఇది రోగనిరోధక శక్తిని, జీర్ణశక్తిని పెంచడంతోపాటు.. మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది. శరీరంలో శక్తిని, బరువును నిర్వహించడానికి నెయ్యి చాలా మంచిదని పోషకాహార నిపుణురాలు చెప్పారు..

## అందుకే మన రక్తం తాగుతాయట.. దోమలకు ఇష్టమైన బ్లడ్ గ్రూప్ ఏంటో తెలుసా?



దోమ కుట్టడం వల్ల మనిషికి అనేక జబ్బులు వస్తాయి. డెంగ్యూ ,మలేరియా, చికెన్ గునియా వంటి జబ్బులు దోమల ద్వారా వ్యాపిస్తాయి. అయితే ఈ దోమలు కూడా ఎవరిని పడితే వారిని కుట్టవు.. వాటికి నచ్చిన బ్లడ్ గ్రూప్ ఉన్నవారిని మాత్రమే ఎక్కువగా కుడతాయట.. దీని గురించి నిపుణులు ఏం చెబుతున్నారో తెలుసుకోండి..వర్షాకాలం, చలికాలం ఎప్పుడైనా పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటే దోమలు ఎక్కువగా పెరుగుతాయి.. బెడద కూడా రెట్టింపు గానే ఉంటుంది.. అయితే కొందరు ఎక్కువగా దోమ కాటికి గురవుతుంటారు. తమ పక్కన ఉన్నవాళు ఎక్కువ దోమలు కుడుతున్నాయని.. అంటూ ఉంటారు. కానీ పక్కనే ఉన్న మరి కొంతమందికి మాత్రం ఎలాంటి ఇబ్బంది ఉండదు. దోమలు కొందరినే ఎక్కువగా కుడుతుంటాయి.. మరికొందరినీ తక్కువగా కుడుతుంటాయి.. అయితే, వీటన్నిటికీ అనేక కారణాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు.. కొందరిని కుట్టకపోవడం, కొందరికి ఎక్కువగా కుట్టడం వెనుక.. దోమల ఆకర్షణకు కారణమైన జీవనశైలి, ఆహారమే ప్రధాన కారణాలని తాజా రిపోర్ట్స్ చెబుతున్నాయి.దోమ కుట్టడం వల్ల మనిషికి అనేక జబ్బులు వస్తాయి. డెంగ్యూ ,మలేరియా, చికెన్ గునియా వంటి జబ్బులు దోమల ద్వారా వ్యాపిస్తాయి. అయితే ఈ దోమలు కూడా ఎవరిని పడితే వారిని కుట్టవు.. వాటికి నచ్చిన బ్లడ్ గ్రూప్ ఉన్నవారిని మాత్రమే ఎక్కువగా కుడతాయట. మనకు తెలిసిన ఎనిమిది రకాల బ్లడ్ గ్రూపులు వేటికి అవే ప్రత్యేకమైన లక్షణాలను కలిగి ఉంటాయి. ఇందులో ఎక్కువగా ఓ పాజిటివ్ ఓ నెగటివ్ వ్యక్తులను మాత్రమే దోమలు ఎక్కువగా కుడతాయని రీసెంట్‌గా జరిగిన రీసర్చ్‌లో తెలిసింది.ఓ బ్లడ్ గ్రూప్ తో పాటు A బ్లడ్ గ్రూప్ వారినే దోమలు ఎక్కువగా కుడతాయని నిపుణులు చెబుతున్నారు.. మిగితా బ్లడ్ గ్రూప్ లని తక్కువగా కుడతాయట. మరో ఇంట్రెస్టింగ్ విషయం ఏమిటంటే ఈ దోమల్లో కేవలం ఆడ దోమ మాత్రమే మనుషులను కుడతాయి.. అలాగని మనిషి రక్తమే వాటి ఆహారం కాదు. వాటి సంతాన ఉత్పత్తి పెరగడం అంటే గుడ్ల కోసం మనుషుల రక్తాన్ని తాగుతాయి. ఆడ దోమ 200 నుంచి 300 వరకు గుడ్లను పెడుతుంది.

## అరటిపండు, బొప్పాయి కలిపి తింటున్నారా.? ఎంత ప్రమాదమో తెలుసా.?

అన్ని రకాల పండ్లు వాటి స్వంత స్వభావం కలిగి ఉంటాయి. విభిన్న స్వభావం గల రెండు రకాల పండ్లను కలిపి తినడం వల్ల అవి ఆరోగ్యానికి హాని చేస్తాయంటున్నారు నిపుణులు. . ఆయుర్వేదం ప్రకారం అరటి, బొప్పాయి పండు కలిపి తినడం ప్రమాదకరం అంటున్నారు. గుండె, పొట్ట ఆరోగ్యానికి అరటిపండు ఎంతో మేలు చేస్తుంది. బొప్పాయి పండు జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. కొలెస్ట్రాల్, మధుమేహాన్ని అదుపులో ఉంచుతుంది. ఈ రెండు పండ్లను విడివిడిగా తినడం వల్ల శరీరానికి మేలు జరుగుతుంది. కానీ కలిపి తినడం వల్ల శరీరానికి హాని చేస్తుందంటున్నారు నిపుణులు. ఆయుర్వేదం ప్రకారం, అరటిపండు శరీరాన్ని చల్లబరుస్తుంది. బొప్పాయి శరీరాన్ని వేడి చేస్తుంది. ఈ రెండు పదార్థాలను కలిపి తింటే జీర్ణశక్తి క్షీణించి తలనొప్పి, వాంతులు, తల తిరగడం, అలర్జీ, అజీర్ణం వంటి సమస్యలు రావచ్చు అంటున్నారు నిపుణులు. ఆస్తమా లేదా శ్వాస సమస్యలు ఉన్నవారు బొప్పాయి తినకూడదని చెబుతున్నారు. బొప్పాయి తినడం వల్ల అలర్జీ వస్తుంది. అంతే కాకుండా మొటిమలు, దురద వంటి చర్మ సమస్యలు ఉన్నవారు కూడా బొప్పాయి తినకూడదని చెబుతున్నారు.

# గన్నవరం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధిలో నూతన పాలకవర్గం మార్క్ కనపడాలి

- ఆసుపత్రి అభివృద్ధి కోసం బడ్జెట్ లో ముఖ్యమంత్రిని, ఆరోగ్య శాఖ మంత్రిని కోరుతా
- గన్నవరం సమగ్రాభివృద్దే నా లక్ష్యం
- నూతన పాలకవర్గ ప్రమాణస్వీకరోత్సవంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావ్



**గన్నవరం,డిసెంబరు 13 (వార్తా ప్రభ ప్రతినిధి)**గన్నవరం ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేయాలని నూతన కార్యవర్గానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ సూచించారు. గన్నవరం ప్రభుత్వ ఆసుపత్రి నందు శుక్రవారం జరిగిన నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ గా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు , కమిటీ సభ్యులు గా నాగ ప్రసాద్ , సులోచన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ మాట్లాడుతూ గన్నవరం ఆస్పత్రిని అభివృద్ధి చేయాలని శాసన సభలో ప్రభుత్వాన్ని కోరానని గుర్తు చేశారు. అంతర్జాతీయ విమానాశ్రయం ఉన్న ఈ ప్రాంతంలో ఆసుపత్రి అరకొర వసతులతో అభివృద్ధికి నోచుకోకపోవడం బాధాకరమని అన్నారు. పంచాయతీ నుండి 5 లక్షల రూపాయల నిధులు, ఎండిఓ కార్యాలయం నుండి ఐదు లక్షలు కేటాయించాలని కోరినట్లు తెలిపారు. గన్నవరం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధిలో నూతన కార్యవర్గం మార్క్ కనపడాలని సూచించారు. పేద వర్గాలకు అందుబాటులో వైద్యం ఉండాలని ఇంటి వద్దకే వెళ్లి రక్త పరీక్ష లు చేయాలని, నూతన కార్యవర్గానికి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. రాబోయే కాలంలో ఆసుపత్రి అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆసుపత్రి దశా దిశా మారుస్తానని స్పష్టం చేశారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టికి ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి రాబోయే బడ్జెట్లో గన్నవరం ఆసుపత్రి అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతానని పేర్కొన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ గన్నవరం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని ఎమ్మెల్యే యార్లగడ్డ స్పష్టం చేశారు.

# ఉద్యోగాలు కోల్పోయిన ఆరోగ్య సహాయకులకు అండగా ఉంటాం!

### -జనసేన జనవాణిలో ప్రముఖుల భరోసా



**అమరావతి:డిసెంబరు 13 (వార్తా ప్రభ ప్రతినిధి)**ఉద్యోగాలు కోల్పోయి కష్టకాలంలో వున్నా వైద్య ఆరోగ్య శాఖలోని ఆరోగ్య సహాయకులకు తాము అండగా వుంటామని జనసేన భరోసా ఇచ్చింది. తమ గోడును జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లేందుకు ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ జీ.వీ.వీ.ప్రసాద్ నేతృత్వంలోని బాధిత ఆరోగ్య సహాయకుల బృందం గురువారం రాజధాని లోని జనసేన కార్యాలయానికి వెళ్ళింది. ఈ సందర్భంగా జనసేన జనవాణి కార్యక్రమంలోని ప్రముఖులను కలవగా, అక్కడున్నా పార్టీ ముఖ్య నేతలందరూ తక్షణమే స్పందించారు. ప్రజారోగ్య పరిరక్షణ కోసం వైద్య ఆరోగ్య శాఖ లోని ఆరోగ్య కార్యకర్తలు నిరంతరాయంగా శ్రమిస్తున్న సంగతి నాడు కోవిడ్ కష్ట కాలంలోను, ఇటీవలి విజయవాడ తీవ్ర వరద ముంపు వైద్య సహాయ సమయంలోను స్వయంగా చూసామన్నారు. సేవే పరమావధిగా కష్టించే హెల్త్ అసిస్టెంట్ల కొచ్చిన కష్టాన్ని తప్పనిసరిగా తమ అధినేత పవన్ కళ్యాణ్ వారి ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి సంబందిత శాఖ ముఖ్య అధికారులతో చర్చించడం ద్వారా సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఆరోగ్య సహాయకులు తమకు జరిగిన తీవ్ర అన్యాయం గురించి కన్నీరు మున్నీరై వివరించడం జనసేన నేతలను కదిలించింది. కోర్టు ఆదేశం పేరుతో జరిగిన ఈ హటాత్ పరిణామంతో రాష్ట్రంలో దాదాపు వెయ్యి కుటుంబాలు ఒక్కసారిగా రోడ్డున పడ్డాయని, వైద్య ఆరోగ్య శాఖలో రెండు దశాబ్దాల నుంచి విశేష సేవలందిస్తూ 50 ఏళ్ళు వయస్సు దాటిపోయిన వాళ్ళం సార్.. మీరే మమ్మల్ని ఆదుకోవాలంటూ వారు తమ గోడు వెళ్ళబోసుకున్నారు. తమ ఉద్యోగాల నియామక విధానంలో తలెత్తిన వ్యవహారం ఇన్ని వందల కుటుంబాలు రోడ్డున పడేలా చేసిందని, జరిగిన పొరపాట్లను సరిదిద్ది సక్రమరీతిలో మెరిట్ ఆఫ్ ఆర్డర్ తో ఇప్పటికైనా చేసి అన్యాయమై పోతున్న ఎన్నో కుటుంబాలను శాంక్షన్ వేకెన్సీ ల్లో నియమిస్తే సమస్య పరిష్కారమై రోడ్డున పడ్డా ఎన్నో కుటుంబాలకు తిరిగి న్యాయం చేసే అవకాశం ఉంటుందని వారు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రముఖులు, ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ సామినేని ఉదయభాను, సీ.హెచ్. సాంబశివరావు, తదితర నిష్ణాతులైన సీనియర్లతో బాధిత హెల్త్ అసిస్టెంట్లు దాదాపు రెండు గంటకు పైగా సమావేశమై సమస్యపై చర్చించారు. ఈ కార్యక్రమం కోసం సహకరించిన పార్టీ వైద్య విభాగం నాయకులు డాక్టర్ గౌతమ్ కు, తమ జీవన్ మరణ సమస్యపై స్పందించిన ప్రతీ ఒక్క జనసేన ప్రముఖులకు ఆరోగ్య సహాయకులు తమ కృతజ్ఞతలు తెలియజేసారు.

# రైతులకు - వినియోగదారులకు మేలు చేకూర్చే చర్యలు

**-కర్నూలు పత్తికొండ మార్కెట్ యార్డులో టమాటా కిలో రూపాయి ధర కథనాలపై మంత్రి అచ్చెన్నాయుడు చర్యలు -రైతుల నుంచి మార్కెటింగ్ శాఖ టమాటా కొనుగోళ్లు**

**-కిలో 8/- చొప్పున కొనుగోలు చేసి అదే ధరకు రాష్ట్ర వ్యాప్తంగా మార్కెట్లలో విక్రయాలు**



**కర్నూలు, డిసెంబరు 13 (వార్తా ప్రభ ప్రతినిధి)**కర్నూలు పత్తికొండ మార్కెట్ యార్డులో టమాటా కిలో రూపాయికి ధర పడిపోయిందనే కథనాలపై మంత్రి అచ్చెన్నాయుడు చర్యలు చేపట్టారు. లాభ నష్టాలు లేకుండా కిలో టమాటా రూ. 8/– కి కర్నూలు పత్తికొండ మార్కెట్ యార్డులో కొనుగోలు చేసి రాష్ట్ర వ్యాప్తంగా మార్కెట్లలో అదే ధరకు విక్రయించాలని అధికారులను మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. ఇతర రాష్ట్రాల నుంచి టమాటా దిగుమతి, తక్కువ ధరకు వర్షాధార నాసిరకం టమాటా మార్కెట్లో అందుబాటులో ఉండడంతో సాధారణ టమాటా ధరపై ప్రభావం పడిందని అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అటు రైతులకు ఇటు వినియోగదారులకు మేలు జరిగే విధంగా మార్కెటింగ్ శాఖ టమాటా కొనుగోళ్లు విక్రయాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

# ఇవి ప్రజాస్వామ్య ప్రభుత్వాలు కాదు...

### ఈవీఎం ప్రభుత్వాలు- ఎంపీ సంజయ్‌రౌత్



**న్యూఢిల్లీ** : జమిలి ఎన్నికల నిర్వహణ కోసం కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలపై ఉద్ధవ్ థాకరే శివసేన పార్టీ ఎంపీ సంజయ్ రౌత్ తీవ్ర విమ ర్శలు చేశారు. జమిలి ఎన్నికల నిర్వహణపై సరైన పరిశోధన, సరైన సవరణలు జరగలేదని రౌత్ వ్యాఖ్యా నించారు. జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్యానికి పెనుముప్పుగా పరిణమిస్తాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అంతేగాక ప్రధాని నరేంద్రమోదీ 2029 వరకు పదవిలో కొనసాగుతాడనే నమ్మకం తనకు లేదని అన్నారు. 'జమిలి ఎన్నికలకు సంబంధించి సరైన సవరణలు, పరిశోధన జరగలేదు. ప్రధాని ఎప్పుడూ తన మనసులోని మాటలు చెబుతుంటాడు. కానీ ప్రజల మనసులో ఏముంది..? ప్రతిపక్షాల మనసులో ఏముంది..? అనే విషయాలను గురించి ఆయన ఆలోచించరు. మోదీ 2029 వరకు ప్రధానిగా కొనసాగుతారనేది నాకు అను మానమే. జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్యానికి పెనుముప్పు. కేంద్రంలో, మహారాష్ట్రలో ఏర్పాటైన మీ ప్రభుత్వాలు ప్రజాస్వామ్య ప్రభుత్వాలు కావు. అవి ఈవీఎంల ద్వారా ఏర్పాటైన ప్రభుత్వాలు' అని రౌత్ వ్యాఖ్యా నించారు. మరోవైపు పలువురు కాంగ్రెస్ ఎంపీలు కూడా జమిలి ఎన్నికలపై తమ వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్నారు. దేశమంతా ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే అవకతవకలు జరిగే అవకాశం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. ఇది ప్రజాస్వామ్యా నికి చేటు చేస్తుందని అభిప్రాయపడ్డారు. జమిలి ఎన్నికలు జరగడంవల్ల ఎన్నికల ఖర్చు భారీగా తగ్గిపోయి దేశ జీడీపీ 1.5 వరకు పెరిగే ఛాన్స్ ఉందని రామ్‌నాథ్ కోవింద్ కమిటీ చెప్పడాన్ని కొందరు కాంగ్రెస్ ఎంపీలు తప్పుపట్టారు.

# రష్మిక ఆ హీరోకి వీరాభిమాని..!




నేషనల్ క్రష్ రష్మిక ఫాం చూసి మిగతా హీరోయిన్స్ అంతా షాక్ అవుతున్నారు. మొన్నటిదాకా సౌత్ లో టాప్ హీరోయిన్ గా కొనసాగిన ఈ అమ్మడు ఇప్పుడు పాన్ ఇండియా హిట్లతో అదరగొట్టేస్తునంది. పుష్ప 2 హిట్ తో కెరీర్ ని మరోసారి ఫుల్ స్వింగ్ చేసుకుంది రష్మిక. సినిమాలో శ్రీవల్లి పాత్రలో ఆమె నటనతో పాటు గ్లామర్ షో కూడా ఇంప్రెస్ చేసింది. ఐతే తన ఈ సక్సెస్ ఫుల్ కెరీర్ పట్ల సంతృప్తికరంగా ఉందని అంటుంది రష్మిక. అంతేకాదు తను నటించిన హీరోల గురించి ఆసక్తికరమైన కామెంట్స్ చేసింది. తాను నటించిన నటుల గురించి చెబుతూ రణ్ బీర్ తో యాక్ట్ చేయడం చాలా సింపుల్ అని అన్నది. అల్లు అర్జున్ చాలా క్లవర్ అని పుష్ప 2 లో ఆయనతో స్క్రీన్ షేర్ చేసుకోవడం లక్కీ అని అన్నది. చీరలో అల్లు అర్జున్ డ్యాన్స్ చేయడం అద్భుతమని అన్నది. ఇక సల్మాన్ సెట్ లో ఎంతో సరదాగా ఉంటారు. ఆయన చాలా జోక్స్ వేస్తుంటారని అన్నది రష్మిక. విక్కీ కౌశాల్ ని చూస్తూ యాక్టింగ్ గురించి చాలా నేర్చుకోవచ్చని అన్నది. ఇక విజయ్ దేవరకొండ గురించి చెబుతూ అతనికి నేను వీరాభిమానిని.. నా కెరీర్ కు అతను సపోర్ట్ గా ఉన్నాడు. ది గర్ల్ ఫ్రెండ్ టీజర్ లో విజయ్ వాయిస్ ఓవర్ సర్ ప్రైజ్ అని అన్నది రష్మిక. ప్రేక్షకులు తనపై చూపిస్తున్న ఈ ప్రేమను మరింత పొందేందుకు ఇంకా ఎక్కువ కష్టపడతానని అంటుంది రష్మిక. ప్రస్తుతం ధనుష్ తో కుబేర, దిల్ గర్ల్ ఫ్రెండ్, సల్మాన్ ఖాన్ సికందర్ సినిమాల్లో నటిస్తుంది రష్మిక. ఈ సినిమాల్లో ది గర్ల్ ఫ్రెండ్ సినిమా ఒక్కటే ఆమె సోలో లీడ్ గా నటిస్తుంది. కుబేర, సికందర్ సినిమాలు మంచి కమర్షియల్ సినిమాలుగా రానున్నాయి. కచ్చితంగా ఈ సినిమాలతో కూడా రష్మిక తన కెపాసిటీ ఏంటన్నది ప్రూవ్ చేసుకుంటుందని చెప్పొచ్చు. ప్రస్తుతం నేషనల్ వైడ్ గా సూపర్ క్రేజ్ కొనసాగిస్తున్న రష్మిక వరుస సినిమాలు చేస్తూ ఇదే ఫాం మరో ఐదేళ్లు కనబరచేలా ఉంది.

# పూజ.. వారి వల్ల గట్టి దెబ్బే!



హీరోయిన్ పూజ హెగ్డే.. ఒకప్పుడు టాలీవుడ్ ను ఓ రేంజ్ లో ఏలిన ముద్దుగుమ్మ ఇప్పుడు కాస్త సైలెంట్ అయిన విషయం తెలిసిందే. మళ్లీ బిజీ అయ్యేందుకు ట్రై చేస్తున్నారు పొడుగు కాళ్ల సుందరి. యంగ్ హీరో నాగచైతన్య ఒక లైలా కోసం మూవీతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చిన పూజ.. ఆ తర్వాత మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ముకుందలో యాక్ట్ చేశారు. ఆ రెండు మూవీస్ పెద్దగా హిట్ కాకపోయినా మంచి గుర్తింపు సంపాదించుకున్నారు. అనంతరం బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ సరసన నటించే ఛాన్స్ అందుకున్నారు. కానీ అనుకున్నస్థాయిలో హిట్ దక్కించుకోలేకపోయారు. దీంతో అవకాశాలు తగ్గిపోయాయి. అదే సమయంలో హరీష్ శంకర్ తెరకెక్కించిన దువ్వాడ జగన్నాథం మూవీతో గట్టి కమ్ బ్యాక్ ఇచ్చారు. వరుస ఛాన్సులు అందుకున్నారు. మహర్షి, అరవింద సమేత, అల వైకుంఠపురములో మంచి హిట్స్ అవ్వడంతో స్టార్ హీరోయిన్ గా మారిపోయారు పూజ. ఆ తర్వాత పలు సినిమాల్లో నటించినా.. అవన్నీ ఫ్లాపులు అయ్యాయి. అనంతరం వివిధ ఛాన్సులు వచ్చినా ఆమె వదులుకున్నారు. గుంటూరు కారంలో పూజను హీరోయిన్ గా తీసుకున్నా.. ఆమె తప్పుకున్నారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వం వహిస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్ కు కూడా పూజనే ఎంపిక చేయగా ఆమె నో చెప్పారు. దీంతో ఆ రెండు సినిమాల్లో యంగ్ హీరోయిన్ శ్రీలీలను తీసుకున్నారు ఆయా మేకర్స్. ప్రస్తుతం తమిళంలో రెండు సినిమాలు, బాలీవుడ్ లో రెండు మూవీలు చేస్తున్నారు పూజా హెగ్డే. హెచ్. వినోథ్ దర్శకత్వం వహిస్తున్న దళపతి విజయ్ 69లో యాక్ట్ చేస్తున్నారు. కార్తీక్ సుబ్బరాజు తెరకెక్కిస్తున్న సూర్య 44లో నటిస్తున్నారు. బీటౌన్ లో హాయ్ జవానీ తో ఇష్క్ హెూనా హై తోపాటు దేవా చిత్రాల్లో లీడ్ రోల్ పోషిస్తున్నారు. 2025లో వరుస ప్రాజెక్టులతో సందడి చేయనున్నారు పూజ హెగ్డే. అయితే పూజ చేతిలో ఒక్క తెలుగు సినిమా కూడా ఇప్పుడు లేనట్లు తెలుస్తోంది. పలు వార్తలు వస్తున్నా.. అఫీషియల్ అనౌన్స్మెంట్స్ రావడం లేదు. నాగచైతన్య హీరోగా కార్తీక్ దండు దర్శకత్వం వహిస్తున్న మూవీలో పూజనే హీరోయిన్ గా తీసుకున్నారని కొద్ది రోజులుగా టాక్ వినిపించింది. ఇప్పుడు ఆమె బదులు శ్రీలీలను హీరోయిన్ గా తీసుకున్నారని ప్రచారం జరుగుతోంది. మొత్తానికి పూజకు మరో తెలుగు ఆఫర్ మిస్ అయిందన్నమాట. ఇప్పుడు ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఒకప్పుడు టాలీవుడ్ ను పూజ ఏలినా.. ఇప్పుడు ఆమెకు పలు హీరోయిన్స్ నుంచి గట్టి పోటీ ఎదురవుతుందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. దీంతో పూజ అనుకున్న స్థాయిలో ఛాన్సులు అందుకోలేకపోతున్నారు అంటున్నారు. శ్రీలీల, రష్మిక, సాయి పల్లవి సూపర్ ఫామ్ లో ఉన్న విషయాన్ని గుర్తు చేస్తున్నారు నెటిజన్లు. నిజానికి శ్రీలీలకు వరుస ఫ్లాపులు వచ్చినా ఆమె క్రేజ్ అస్సలు తగ్గలేదు. మంచి అవకాశాలు అందుకుని బిజీగా గడుపుతున్నారు. కొన్నేళ్లపాటు స్టార్ హీరోయిన్ గా ఏలేలా కనిపిస్తున్నారు. రష్మిక మందన్న గురించి అయితే ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. నార్త్ టు సౌత్ అనేక సినిమాల్లో నటిస్తున్నారు.

# కృష్ణాజిల్లా మహనీయుల విగ్రహాలను మచిలీపట్నంలో కానీ విజయవాడలో కానీ ఏర్పాటు చేయాలి

● లక్ష్యాలకు అనుగుణంగా ప్రాథమిక వ్యవసాయ సహకార పరిమితి సంఘం కార్యవర్గం పనిచేయాలి ● కేడీసీసీ బ్యాంకు ను దేశంలో రెండోస్థానంలో నిలిపాను ● నిడమానూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరిమితి సంఘం నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే యార్లగడ్డ





**గన్నవరం,డిసెంబర్ 13 (వార్తాప్రభ) :** మహనీయులు పుట్టినిల్లు కృష్ణాజిల్లా అని... ఆ జిల్లా వ్యక్తిగా రైతులకు తాను ఎప్పుడు అండగా ఉంటానని గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావ్ స్పష్టం చేశారు. గన్నవరం నియోజకవర్గంలోని నిడమానూరు గ్రామంలో శుక్రవారం 29.50 లక్షల మేర నిధులతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరిమితి సంఘం నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. తొలుత శాస్త్రోక్తంగా పూజలు జరిపి రిబన్ కట్ చేసి భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ మాట్లాడుతూ ఏ లక్ష్యాలతో ప్రాథమిక వ్యవసాయ సహకార పరిమితి సంఘం ఏర్పాటయ్యిందో ఆ లక్ష్యాలకు అనుగుణంగా కార్యవర్గం, అధికారులు పని చేయాలని సూచించారు. ఎంతో చరిత్ర ఉన్న కృష్ణాజిల్లా ఆరు నియోజకవర్గాలకు పరిమితం కావడం బాధాకరమని అన్నారు. కృష్ణాజిల్లాకు చెందిన మహనీయుల విగ్రహాలను మచిలీపట్నంలో కానీ విజయవాడ లో కానీ ఏర్పాటు చేయాలన్నారు. ఇందుకు తన వంతు సహకారం అందిస్తానని వెల్లడించారు. తాను కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ గా పనిచేసిన సమయంలో బ్యాంక్ అభివృద్ధికి ఎంతో కృషి చేశానని గుర్తు చేశారు. 15 కోట్ల ఉన్న ఆదాయాన్ని 60 కోట్లకు తీసుకువెళ్లి దేశంలో రెండో స్థానంలో నిలిపానని చెప్పారు. 100 మందికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించనని తెలిపారు. అన్న నందమూరి తారకరామారావు స్ఫూర్తితో సంస్కరణలకు శ్రీకారం చుట్టి బ్యాంకు ను అన్ని విధాలుగా అభివృద్ధి చేశానని పేర్కొన్నారు. కార్యక్రమంలో కెడిసిసి బ్యాంక్ సీఈవో శ్యామ్ మనోహర్ , మేనేజర్ రంగా రాజు , సూపర్వైజర్ రమేష్ , స్టాఫ్ అసిస్టెంట్ రవికుమార్ , మండల పార్టీ అధ్యక్షుడు గొడ్డళ్ల చిన్న రామారావు , నాయకులు బండి వెంకట్రావు (నాని) అయినంపూడి వెంకటేశ్వరరావు , గోపాలకృష్ణ , కానూరు యుగంధర్ , అడుసుమిల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పాలెం విద్యార్థులకు రక్త పరీక్షలు



**కృత్తివెన్ను,డిసెంబర్ 13 (వార్తాప్రభ) :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లె పాలెం నందు విద్యార్థులకు పల్లె పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ స్కూల్ స్క్రీనింగ్ కార్య క్రమంలో విద్యార్థులకు ఎత్తు బరువు హిమోగ్లోబిన్ బి పి కొలతలు ఇతర పరీక్షలు నిర్వహించినారు.ఈ సందర్భంగా ఇన్ ఛార్జ్ ప్రధాన ఉపాధ్యాయుడు కొప్పినీడి సూర్య ప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులందరూ తప్పని సరిగా ఈ పరీక్షలన్నీ విధిగా చేయించు కోవాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కై కోట్ల రూపాయలు వెచ్చి స్తుందని,కావున ప్రతి విద్యార్థి తప్పక పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్రీమతి షాహానా ఏ ఎన్ ఎం సత్యవతి ఆశా వర్కర్లు వెంకట లక్ష్మి దుర్గా భవాని,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామ రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి - ఎమ్మార్వో సోమేశ్వరరావు



**కృత్తివెన్ను,డిసెంబర్ 13 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండల పరిధిలో గల మునిపెడ గ్రామం నందు గ్రామ రెవెన్యూ సదస్సును స్థానిక ఎమ్మార్వో సోమేశ్వరరావు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో గల రైతులందరూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ రెవెన్యూ సదస్సులను మరియు గ్రామ సభలను సద్వినియోగపరుచుకుని ప్రభుత్వం అందించే పథకాలలో భాగస్వాములై లబ్ధి పొందాలని ఆయన సూచించారు. అంతేకాక గ్రామాలలో గల ఇబ్బందులను మరియు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చిన యెడల సత్వరమే వాటికి పరిష్కార మార్గాలు చూపగలమని ఎమ్మార్వో సోమేశ్వరరావు తెలియజేశారు. ఈ సందర్భంగా పంచాయతీలో గల రైతులు మరియు గ్రామస్తులు తమ సమస్యలను అర్జీల రూపంలో రెవెన్యూ సిబ్బందికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఈ ఓ సింగనపల్లి శ్రీనివాసరావు మండల రెవిన్యూ సిబ్బంది మునిపెడ పంచాయతీ కార్యాలయ సిబ్బంది అలాగే టీడీపీ సీనియర్ నాయకులు మాజీ నీటి సంఘం అధ్యక్షులు దాసరి అది నారాయణ ఉమ్మడి పార్టీల నాయకులు మునిపెడ గ్రామ పెద్దలు మరియు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## వికసిత భారత్ లో ఏపీ మొదటి స్థానంలో నిలవాలి

(మొదటిపేజీ తరువాయి)

లేకుండా ముందుకు వెళ్లరు. నేను కూడా ఆయన నాయకత్వ తీరును, ఓపికను దగ్గర నుంచి గమనిస్తూ ప్రతి అంశాన్ని ఆయన దగ్గర నుంచి నేర్చుకోవాలని భావిస్తాను. 21వ శతాబ్దంలో కూడా- నా కులం, నా వర్గం అంటే కష్టం. విభేదాలు, సమస్యలు ఉంటే పరిష్కరించుకుందాం. సమస్యలు అందరికి ఉంటాయి. వాటిని శాంతియుత పంథాలో పరిష్కరించుకుందాం. ప్రతి సమస్యకు పరిష్కారం అనేది ఉంటుంది.

**ఆర్థిక శాఖామాత్యులు పయ్యావుల కేశవ్ స్పీచ్... సీఎం చంద్రబాబు గొప్ప రాజనీతిజ్ఞుడు:** రాష్ట్ర ఆర్థిక శాఖామాత్యులు పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర ఏ విజన్ 2047 డాక్యుమెంట్ ఆవిష్కరణ చేయడం చరిత్రను మలుపు తిప్పే రోజు అని అందులో మనందరం భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందన్నారు. స్వర్ణ ఆంధ్ర ఏ విజన్ 2047 డాక్యుమెంట్ రూపకల్పనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గంటలు, రోజులపాటు పనిచేసిన అవిశ్రాంతమైన కృషి ఉందన్నారు. ఈ విజన్ డాక్యుమెంట్ రూపకల్పనలో ముఖ్యమంత్రి మూలకారకుడు అని అన్నారు. రాష్ట్రంలో ప్రతిఒక్కరి భవిష్యత్తు బాగుండాలనే లక్ష్యంతో ఈ డాక్యుమెంట్ను రూపొందించినట్లు చెప్పారు. దేశంలో విజన్ డాక్యుమెంట్ కు ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకారం చుట్టారన్నారు. అప్పట్లో విజన్ 2020 తీసుకువచ్చినప్పుడు అందరూ ఏవేవో మాట్లాడారని, నేడు వాటి ఫలితాలు హైదరాబాద్ లో కళ్ల ముందు కనిపిస్తున్నాయన్నారు. పరిపాలన అంటే పారిశ్రామికవేత్తలను తరిమి, భవనాలు కూల్చటం కాదన్నారు. విజన్ 2020 ఆలోచనల నుంచి పుట్టిందే నూతన హైదరాబాద్ అని నేడు అది విశ్వనగరంగా మారి లక్షల ఉద్యోగాలు ఐటీలో అందిస్తున్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లడమే కాకుండా, దేశంలో ఏపీని మళ్లీ మొదటి స్థానంలో నిలబెట్టేందుకే ముఖ్యమంత్రి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు 30 ఏళ్ల క్రితమే ఐటీ, డ్రిప్ ఇరిగేషన్ రంగాల్లో చేసిన ఆలోచనలు ఎంతోమంది జీవితాల్లో స్థిరపడేందుకు దోహదం చేశాయన్నారు. ముఖ్యమంత్రి రేపటి ఎన్నికల గురించి ఆలోచించరని కాని భవిష్యత్ తరాల గురించి ఆలోచించే రాజనీతిజ్ఞుడని తెలిపారు. ఆథోనీ శాసనసభ్యులు పార్థసారథి మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర ఏ విజన్ 2047 డాక్యుమెంట్ ద్వారా వచ్చే 100 ఏళ్లలో ప్రజలు మెరుగైన సౌకర్యాలు పొందుతారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుభవంతో విజన్ డాక్యుమెంట్ లో పెట్టిన అంశాలన్నీ నెరవేరి కలల సాకారం జరుగుతుందని విశ్వసిస్తున్నానన్నారు. ప్రజలంతా ఈ విజన్ డాక్యుమెంట్ లో భాగస్వాములు కావాలన్నారు..

## అల్లు అర్జున్ హంగామా చేయకపోతే.. ఈ గొడవ అయ్యేదే కాదు: సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్,డిసెంబర్ 13 (వార్తాప్రభ) :** అల్లు అర్జున్ థియేటర్‌కు వచ్చి ఎలాంటి హంగామా చేయకుండా సినిమా చూసి వెళ్లిపోయి ఉంటే.. ఇంత గొడవ అయ్యేది కాదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. 'ఇండియా టుడే' నిర్వహించిన చర్చా వేదికలో పాల్గొన్న ఆయన.. అల్లు అర్జున్ అరెస్టు ఘటనపై మాట్లాడారు. "ఈ దేశంలో సల్మాన్‌ఖాన్, సంజయ్‌దత్‌లు ఎందుకు అరెస్టు అయ్యారు. ఒక సాధారణ పౌరుడి దగ్గరి నుంచి ప్రధాని వరకూ.. అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం అందరికీ సమానంగా వర్తిస్తుంది. 'పుష్ప2' విడుదల సందర్భంగా బెనిఫిట్ షోకు మేమే అనుమతి ఇచ్చాం. రూ.3 వేల ఖరీదైన టికెట్ రూ.1100లకే వచ్చేలా చేశాం. అయితే, ఆ షోకు ముందస్తు అనుమతి లేకుండా అల్లు అర్జున్ అక్కడకు వచ్చారు. ఆయన్ను చూసేందుకు అభిమానులు పోటెత్తారు. ఈ తొక్కిసలాటలో ఓ మహిళ మృతి చెందింది. ఆమె కుమారుడు తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ క్రమంలో పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేసి, థియేటర్, మేనేజ్‌మెంట్ వాళ్లను అరెస్ట్ చేశారు. 10 రోజుల తర్వాత అల్లు అర్జున్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కోర్టులో హాజరుపరిచారు. కోర్టు ఆయనకు బెయిల్ కూడా మంజూరు చేసింది. కావాలని సినిమా నటుడిని అరెస్టు చేశారని చర్చ మొదలు పెట్టారు. అతడు సినిమా స్టారా? పొలిటికల్ స్టారా? అన్న విషయాన్ని మా ప్రభుత్వం చూడదు. నేరం ఎవరు చేశారన్న దాన్నే చూస్తాం'. "అక్కడ అల్లు అర్జున్ థియేటర్‌కు వచ్చి.. సినిమా మాత్రమే చూడలేదు. కారులో నుంచి బయటకు వచ్చి చేతులు ఊపుతూ ర్యాలీలా అభివాదం చేస్తూ వెళ్లారు.

## అన్నదాతలకు అండగా వైసీపీ ధర్నా






**కాకినాడ,డిసెంబర్ 13 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వం అన్నదాతలను మోసం చేస్తుందని వైసీపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. శుక్రవారం ముందుగా కాకినాడ జిల్లా పరిషత్ సెంటర్ నుంచి వైసీపీ శ్రేణులతో జిల్లా కలెక్టరేట్ వరకు సాగింది. మాజీ సీఎం వైఎస్. జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన పిలుపు మేరకు రైతులతో ధర్నా నిర్వహించారు.ఎన్నికల ముందు కూటమి ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని రైతులకు ఇస్తానన్న డబ్బుని వెంటనే వారి ఖాతాలో జమ చేయాలని డిమాండు చేశారు.అనంతరం జేసీకి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు, ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్, వైసీపీ నాయకులు దాడిశెట్టి రాజా,నాగులాపల్లి ధనలక్ష్మి,ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, ముద్రగడ పద్మనాభ రెడ్డి, దవులూరి దొరబాబు, తోట రాంజీ,పొలసపల్లి సరోజ,సుంకర శివప్రసన్న, జమ్మలమడక నాగమణి,మాకినీడి శేషు కుమారి,అంగూరి లక్ష్మి శివకుమారి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2024లో విజేతగా నిలిచింది



**నూజివీడు,డిసెంబర్ 13 (వార్తాప్రభ) :** రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (RGUKT), నూజివీడు కు చెందిన టీమ్ "చేజింగ్ హారిజన్స్" ఛత్తీస్‌గఢ్‌లోని భిలాయ్‌లోని రుంగ్టా కాలేజీలో జరిగిన జాతీయ స్థాయి స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2024లో విజేతగా నిలిచింది. భారతదేశం అంతటా 25 జట్లతో పోటీ పడి, ఢిల్లీ కోసం AI మరియు ML ని ఉపయోగించి డైనమిక్ రూట్ రేషనలైజేషన్‌పై దృష్టి సారించిన వారి వినూత్న పరిష్కారంతో జట్టు మొదటి బహుమతి లక్ష రూపాయలను గెలుచుకుంది. గెలుపొందిన జట్టులోని విద్యార్థులు పి.సిద్ధార్థ, ఎ.వినుత్న స్నేహ, టి.మనోజ్‌కుమార్, పి.వెంకటేష్, ఎన్.విశ్వదత్త, ఎస్‌కె. నౌషిన్ ఫర్హానా. ఈవెంట్ యొక్క మార్గదర్శకులుగా Ch. జయంత్, S. సాయి పూజిత, మరియు SPOC గా Ch. శ్రీనివాసులు పనిచేశారు. బృందం యొక్క వినూత్న విధానం న్యాయనిర్ణేతలను ఆకట్టుకుంది. వాస్తవ ప్రపంచ సవాళ్లను పరిష్కరించడంలో AI మరియు మెషిన్ లెర్నింగ్ యొక్క సామర్థ్యాన్ని హైలైట్ చేసింది. టీమ్ "చేజింగ్ హారిజన్స్" ప్రయాణం రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (RGUKT), నూజివీడు లో ఇంటర్నల్ హ్యాకథాన్‌తో ప్రారంభమైంది, ఇందులో 52 జట్లు పాల్గొన్నాయి. తీవ్రమైన పోటీ తర్వాత, జాతీయ స్థాయి స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2024 కోసం రెండు జట్లు షార్ట్‌లిస్ట్ చేయబడ్డాయి. టీమ్ చేజింగ్ హారిజన్స్ ఫైనల్ ఈవెంట్‌లో తమ అసాధారణ ప్రతిభను మరియు ఆవిష్కరణలను ప్రదర్శించింది. భిలాయ్‌లోని రుంగ్టా కాలేజీలో డిసెంబరు 11, 12 తారీకులలో జరిగిన హ్యాకథాన్‌లో, టీమ్ 1వ రోజు టాప్ 5 ర్యాంక్‌లో నిలిచింది, 2వ రోజు టాప్ 3కి చేరుకుంది మరియు చివరికి మొదటి బహుమతి లక్ష రూపాయలను గెలుచుకుంది. వారి ప్రాజెక్ట్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు మెషిన్ లెర్నింగ్‌ను బస్ రూట్‌లను డైనమిక్‌గా ఆప్టిమైజ్ చేయడానికి, ట్రాఫిక్ రద్దీ మరియు రూట్ సామర్థ్యం వంటి పట్టణ రవాణా సవాళ్లను పరిష్కరించింది. వారి పరిష్కారం, సాంకేతికత ప్రజా రవాణాను ఎలా మార్చగలదో, ఢిల్లీ వంటి నగరాలకు మరింత ప్రభావవంతంగా మరియు నిలకడగా ఉండేలా చేస్తుంది. టీమ్ చేజింగ్ హారిజన్స్ విజయాన్ని ఆర్జీయూకేటీ, వైస్ ఛాన్సలర్, ప్రొ. విజయ్ కుమార్, రిజిస్ట్రార్ మరియు నూజివీడు డైరెక్టర్, ప్రొ. అమరేంద్ర కుమార్, EITP డీన్, P. శ్యామ్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా. బి. లక్ష్మణ్ రావు, అకడమిక్స్ డీన్ శ్రీ. రత్నాకర్ మరియు HOD CSE, డా. డి.వి. నాగార్జున దేవి, ప్రశంసించారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయున్ని సన్మానించిన రాష్ట్ర చైర్మన్ నూకాసాని





**ఒంగోలు,డిసెంబర్ 13 (వార్తాప్రభ) :** పట్టణంలోని కె.బి.రెస్టారెంట్లో నిర్వహించిన ఆత్మీయ అభినందన సభకు ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ హాజరై ఇటీవల రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన డాక్టర్ మొర్రి.పిచ్చయ్యను ఘనంగా సన్మానించారు. జై శ్రీకృష్ణ బి.సి సమితి వ్యవస్థాపకులు వి. కృష్ణారావు గారి ఆధ్వర్యంలో, జై శ్రీకృష్ణ బి.సి సమితి అధ్యక్షులు డాక్టర్ పెరుగు మురళీకృష్ణ గారు ఈ ఆత్మీయ అభినందన సభకు అధ్యక్షత వహించారు. బాలాజీ మాట్లాడుతూ... విద్యారంగంలో మొర్రి. పిచ్చయ్య విశేష కృషి చేసినందుకు ఈ అవార్డుకు ఎంపిక కావడం జరిగిందని, వీరి సేవలు అభినందనీయమని ప్రశంసించారు.ద్రావిడ దేశం పార్టీ వ్యవస్థాపకులు వీ.కృష్ణారావు గారు మాట్లాడుతూ ... ఉపాధ్యాయ వృత్తిని సమర్థవంతంగా నిర్వర్తిస్తూ యశ్వంత్ ఎడ్యుకేషన్ సొసైటీ ద్వారా పలు సామాజిక కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. ఈ అవార్డు మన జిల్లా వాసికి రావడం గర్వంగా ఉందన్నారు.జై శ్రీకృష్ణ బి.సి సమితి అధ్యక్షులు డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ... పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడంలోను, విద్యార్థులను పోటీ పరీక్షలకు సన్నద్ధం చేయటంలోను , విద్యార్థులలో దాగిన నైపుణ్యాలను వెలికితీయడంలోను ప్రధాన పాత్ర పోషిస్తున్నరన్నా రు. అవార్డు గ్రహీత డాక్టర్ మొర్రి పిచ్చయ్య మాట్లాడుతూ... తన వృత్తిపరమైన, సామాజిక సేవా కార్యక్రమాలను పరిగణలోకి తీసుకొని రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులు తనను అవార్డుకు ఎంపిక చేశారని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు మరియు విద్యాశాఖ మంత్రి లోకేష్ చేతులమీదుగా అవార్డు తీసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జై శ్రీకృష్ణ బి.సి సమితి సభ్యులు డాక్టర్ శ్రీకాంత్, రవి కిరణ్,గురు ప్రసాద్, శ్రీనివాస్ కృష్ణ ,సురేష్,రంజిత్, శ్రీనివాసులు, చిరంజీవి, చంటి తదితరులు పాల్గొని దుశ్శాలువలతో,పూలమాలలతో ఘన సన్మానం చేశారు. అభినందన సభలో పాల్గొని తనను సన్మానించిన జై శ్రీకృష్ణ బి.సి. సమితి కార్యవర్గ సభ్యులకు పిచ్చయ్య ధన్యవాదాలు తెలియజేశారు.

## వెల్వడం లో నేడు నీటి సంఘాలకు అధ్యక్ష,ఉపాధ్యక్ష పదవులకు ఎన్నిక

**మైలవరం,డిసెంబర్ 13 (వార్తాప్రభ) :** మండలంలోని వెల్వడం గ్రామ పరిధిలోని చెరువుల నీటి వినియోగ దారుల సంఘాల స్థాపన కొరకు అధ్యక్ష,ఉపాధ్యాక్ష పదవులకు నేడు అనగా డిసెంబర్ 14న బహిరంగ ఎన్నిక నిర్వహించనున్నట్లు స్థానిక తహశీల్దార్ జి.బాలకృష్ణారెడ్డి శుక్రవారం ప్రకటనలో తెలిపారు.శనివారం ఉదయం 8 గంటలకు ఎన్నిక ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. తూర్పు చెరువుకు వెల్వడం గ్రామంలోని లకిరెడ్డి పాపులమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో,పడమర చెరువుకు వెల్వడం గ్రామంలోని రైతు సేవా కేంద్రం లో అలాగే మోదుగుల చెరువుకు ఇదే గ్రామంలోని లకిరెడ్డి లక్ష్మిరెడ్డి నారాయణమ్మ మోమోరియల్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో బహరంగ ఎన్నికలు జరుగుతాయని తహశీల్దార్ తెలియజేశారు.నీటి వినియోగదారుల సంఘ సభ్యులు వచ్చేటప్పుడు వారి యొక్క ఆధార్ కార్డు,పట్టాదారు పాస్ పుస్తకం అలాగే అధ్యక్ష మరియు ఉపాధ్యక్ష పదవులకు పోటీచేయు సభ్యులు శిస్తు రశీదు లేదా వీఆర్వో చే ద్రువీకరణ పత్రం తీసుకొని రావాలని ఆ ప్రకటనలో తెలిపారు.

## ఐఓటి అప్లికేషన్స్ ఇన్ ఇంజనీరింగ్ అనే అంశం పై వర్క్ షాప్






**మైలవరం,డిసెంబర్ 13 (వార్తాప్రభ) :** స్థానిక లకిరెడ్డి బాలి రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఈ ఈ ఈ విభాగం నందు ఐఓటి (IOT) అప్లికేషన్స్ ఇన్ ఇంజనీరింగ్" అనే అంశం మీద సెకండ్ ఇయర్ విద్యార్థులకు వర్క్ షాప్ ప్రారంభించారు.రెండురోజుల పాటు జరిగే ఈ వర్క్ షాప్ లో విద్యార్థులకు అప్లికేషన్స్ వలన ఎలాంటి ప్రాజెక్ట్స్ చేయవచ్చో విధ్యార్థులకు వివరిస్తారు. వర్క్ షాప్ కు రిసోర్స్ పర్సన్ గా పి.ఎస్. సత్య కుమార్ (ఆర్ అండ్ డి ఇంజనీర్, విజయవాడ ),కళాశాల ప్రిన్సిపాల్ డా.కె. అప్పారావు,ఈ ఈ ఈ విభాగాధిపతి డా.జె.శివ హరి ప్రసాద్ లు ప్రసంగిస్తూ భవిష్యత్తులో విధ్యార్థులు IOT ని ఉపయోగించుకొని ఎలా సొంతంగా కంపెనీ స్థాపించుకోవాలో విధ్యార్దులకు తెలియజేశారు.రెండు రోజుల పాటు జరిగే వర్క్ షాప్ ని విధ్యార్థులు బాగా అవగాహన చేసుకొని IOT అప్లికేషన్స్ ఎలా డిజైన్ చెయ్యాలో నేర్చుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమానికి ఏ.వి. రవి కుమార్ మరియు ఇమ్రాన్ అబ్దుల్ అసిస్టెంట్ ప్రొఫిసర్స్ కోఆర్డినేటర్స్ గా వ్యవహరించారు.

## మార్కెట్లోకి మామిడి కేజీ రూ.250



**విస్సన్నపేట,డిసెంబర్ 13 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో బస్టాండ్ సెంటర్ లో మామిడి చిన్న రాసాలు అందుబాటులోకి వచ్చాయి. కేజీ 250 ఉండగా మామిడికాయ పప్పు రెడీమేడ్ ఊరగాయ తినాలనుకునే ప్రియులు హాట్ కేకుల వలె కొనుగోలు చేస్తున్నారు.

## "స్వర్ణాంధ్ర 2047"కు తరలి వెళ్లిన సహాయ సంఘ మహిళలు



**ఆగిరిపల్లి, డిసెంబర్ 13 (వార్తాప్రభ) :** ఈరోజు విజయవాడలో జరిగే "స్వర్ణాంధ్ర 2047" గౌరవ సీఎం మీటింగ్ కి స్వయం సహాయక సంఘ మహిళలని బస్సులో పంపడం జరిగింది.ఆగిరిపల్లి మండల టిడిపి పార్టీ నాయకులు చిట్నేని శివరామకృష్ణ జండా ఊపి బస్సులు పంపించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం దయాల రాజశేఖర్ , తాహసిల్దార్ ప్రసాద్ ,అగ్రికల్చర్ ఆఫీసర్ చెన్నారావు , ఆగిరిపల్లి సర్పంచ్ చౌటపల్లి విక్టర్ బాబు , వీఆర్వో పాల్గొన్నారు

## శ్రీ తిరుపతమ్మ అమ్మవారి కీ పల్లకి సేవ..



**పెనుగంచిప్రోలు,డిసెంబర్ 13 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లో వేంచేసి వున్న శ్రీ గోపయ్య సమేత తిరుపతమ్మ అమ్మవారికి శుక్రవారం పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. పల్లకి సేవలో భక్తులు ఆలయ అధికారులు. అర్చకులు. పాల్గొని పల్లకి సేవను విజయవంతం చేయడమైనది.

## కొనసాగుతున్న తెలుగుదేశం పార్టీ సభ్యత్వం..



**పెనుగంచిప్రోలు,డిసెంబర్ 13 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కొనసాగుతుంది రెండవ రోజు గ్రామంలోని 13 వ వార్డులో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సభ్యత కార్యక్రమంలో తెలుగు యువత సభ్యులు గరికపాటి బాలు, బొల్లం గోపి తదితరులు పాల్గొన్నారు

# మాదిగ సోదరుల ఆర్థికాభివృద్ధి కి రూ.340 కోట్లు కేటాయించిన ప్రభుత్వం..

**● ఎస్,సి. వర్గీకరణకు సహకరించింది తెలుగుదేశం పార్టీ మాత్రమే ● అన్ని సామాజిక వర్గాల వారి ఆర్థికాభివృద్దే దేశాభివృద్ధి ● రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి....**



**నూజివీడు,డిసెంబర్ 13 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో మాదిగ సోదరుల ఆర్థికాభివృద్ధి కి రూ.340 కోట్లు కేటాయించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. శుక్రవారం నూజివీడు అన్న వరం రోడ్డులో నూజివీడు నియోజకవర్గ మాదిగల ఐక్యకార్యాచరణ సమితి సామాజిక వర్గ సోదరుల ఆత్మీయ కలయిక కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు పార్థసారధికి మాదిగ సోదరులు నాయకులు ఘనస్వాగతం పలికి సత్కరించారు. అనంతరం జరిగిన భారీ బహిరంగ సభలో మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ అన్ని సామాజిక వర్గాల వారి ఆర్థికాభివృద్దే దేశాభివృద్ధి పేర్కొన్నారు. సమ సమాజంలో అన్ని వర్గాలవారు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని ఆలా జరిగినప్పుడే సమాజం ఎంతో మెరుగు పడుతుందని దేశం ఆర్థిక అభివృద్ధి సాధిస్తుందన్నారు. నియోజకవం-గంలో పేద బడుగు బలహీన వర్గాల వారు దళితులు తల ఎత్తుకొని బ్రతికేలా చేసే బాధ్యత నాది అని ఆయన స్పష్టం చేశారు. దళితులను అన్ని విధాలుగా ఆదుకొని ఒక పారిశ్రామికవేత్తగా వ్యాపార వేత్తగా ఎదగడానికి బ్యాంకు ల నుండి ఋణ సహాయం అందించడంలో నా వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. సమాజంలో అన్ని రకాల సామాజిక వర్గాల వారు ఒకరినొకరు సహాయం చేసుకొంటూ సోదర భావంతో కలిసి మెలిసి ఉంటే ఆరోగ్యకరమైన సమ సమాజాన్ని స్థాపించవచ్చన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి పూర్వం నుండి అన్ని రకాలుగా అండ దండలు అందించి పార్టీకి ఒక సైన్యంలా. నిలబడింది మాదిగ సోదరులని తెలియజేసారు సమాజంలో సామాజిక వర్గం పరంగా ఆర్థికంగా వెనుకబడిన వారికి చేయూతనిచ్చి వారియొక్క ఆర్థిక ఎదుగుదలకు తోడ్పడాలన్నారు. తద్వారా సోదర భావం ఏర్పడి ధైర్యముగా గౌరవంగా జీవించొచ్చన్నారు సామాజికంగా ఆర్థిగంగా ఎదగాలంటే ప్రతీ ఒక్క విద్యార్థి ఉన్నత చదువులు చదవాలని రాజకీయంగా ఎదగాలని అప్పుడే సమాజలో ఆర్థికాభివృద్ధి సాదించి తద్వారా మెరుగైన జీవితం కొనసాగించవచ్చన్నారు. కార్యక్రమంలో ఎమ్ ఆర్ పి ఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ, తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు, మాజీ శాసనసభ్యులు వి. శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రాధాన్యత ప్రకారం సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**● గుడ్లవల్లేరు మండలం చంద్రన్న కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే.. ● ప్రజల విజ్ఞప్తుల మేరకు తక్షణమే స్పందించి.. కాలనీ ప్రధాన రహదారిని నిర్మించాలని ఆదేశించిన ఎమ్మెల్యే...**



**గుడివాడ,డిసెంబర్ 13 (వార్తాప్రభ) :** గుడివాడ నియోజకవర్గ పరిధిలో ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రాధాన్యత ప్రకారం సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని.. ఒక్కరోజులో ఏళ్ల తరబడి తిష్ట వేసుకున్న సమస్యల పరిష్కరించడం సాధ్యం కాదని.. ప్రజలు అర్థం చేసుకోవాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడ్లవల్లేరు మం॥ చంద్రన్న కాలనీలో ఏపీ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే రాము దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల విజ్ఞప్తుల మే-రకు తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తొలి విడతగా కాలనీలోని ప్రధాన రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రానున్న రోజుల్లో ఇతర సమస్యలను కూడా పరిష్కరిస్తారని ప్రజలకు ఎమ్మెల్యే రాము భరోసా ఇచ్చారు. సమస్యలు సావధానంగా విని.. పరిష్కారానికి భరోసా కల్పించిన ఎమ్మెల్యే రాముకు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుడివాడ జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, బిజెపి కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు, మండల టిడిపి అధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరి, ఎంపీడీవో సారధి, తాసిల్దార్ లోకరాజ్, పిఆర్ఏఈ నాగేశ్వరరావు, పంచాయతీ ఈవో నరసింహారావు, మండల టిడిపి నాయకులు సాయన పుష్పావతి, వల్లభనేని వెంకట్రావు, వల్లభనేని సుబ్బారావు, చాపరాల రాజేశ్వరరావు, చాపరాల బాలాజీ, పళ్లెం నరసింహారావు, కొలా రాధాకృష్ణ, మురాల నరేష్, అట్లూరి దిలీప్, జంగం మోహన రావు, వల్లూరుపల్లి వెంకటేశ్వరరావు, వల్లభనేని రంగబాబు, నాగూర్, జనసేన నాయకులు పేర్ని జగన్, తోట చిన్నారి, పలువురు కూటమి పార్టీల నాయకులు, అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం సేవలు అభినందనీయం..

**● టూ టౌన్ సి.ఐ. చిన్ని నాగప్రసాద్**



**గుడివాడ,డిసెంబర్ 13 (వార్తాప్రభ) :** శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర యూత్ అధ్యక్షులు నాలి బాలాజీ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక చౌదరి పేటలోని శిరీష రిహాబిటేషన్ సెంటర్ నందు మానసిక వికలాంగుల కేంద్రం లో వున్నా చిన్నారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 2 టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చిన్ని నాగ ప్రసాద్ విచ్చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ చిన్ని నాగ ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ నాలి బాలాజీ పుట్టినరోజు సందర్భంగా మానసిక వికలాంగుల చిన్నారులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా మంచి కార్యక్రమాన్ని.. ఇలా ఇలాంటి కార్యక్రమాలు ముందు ముందు మరెన్నో చేయాలని అలాగే శ్రీకృష్ణ యాదవ్ సేవా సంఘం ద్వారా అనేక కార్యక్రమాలు చేస్తున్న హరికుమార్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు వలపర్ల వెంకటేశ్వరావు, తెలుగుదేశం నాయకులు జబిన్, ఎస్ కే కరీముల్లా లు ఆర్యవైశ్య సంఘం నేత బొగ్గరపు తిరుపతయ్య, నవభారత్ ఖాదీ స్టోర్స్ అధినేత సయ్యద్ గఫార్, కంతేటి హరిబాబు, జాజుల మునీంద్ర, జాజుల తాతారావు తదితరులు పాల్గొన్నారు.

# వైభవముగా శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయ శుద్ధి కార్యక్రమం..



**గుడివాడ,డిసెంబర్ 13 (వార్తాప్రభ) :** పాటిమీద జగన్నాధపురం లో వేంచేసి ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు వార్షిక ధనుర్మాసం మహోత్సవములు ఈనెల 16వ తేదీ నుండి అత్యంత వైభవముగా నిర్వహించనున్న క్రమంలో శుక్రవారం ధనుర్మాసం మహోత్సవము శ్రీ స్వామి వారి దేవస్థానం యందు మొదలుపెట్టి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భముగా కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ తిరుమల తిరుపతి దేవస్థాన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు ధనుర్మాస మహోత్సవములు నిర్వహణలో భాగముగా ఏ విధముగా అయితే దేవస్థాన శుద్ధి కార్యక్రమం నిర్వహిస్తారో.. అదేవిధంగా గుడివాడ కలియుగ ప్రత్యక్ష దైవం అయిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు కూడా కోయిల్ ఆల్వార్ తిరుమంజనం అనగా ఆలయ శుద్ధిని అత్యంత వైభవముగా ధనుర్మాస కర్త అయినటువంటి చలసాని ఇందిరా రమణారావు, ఆలయ కార్యనిర్వహణాధికారి కందుల వేణుగోపాలరావుల ఆధ్వర్యంలో వేద మంత్రములతో మేలతాలములతో కోలాట నృత్య ప్రదక్షిణాలు మధ్య అత్యంత వైభవముగా నిర్వహించారు. తదుపరి శ్రీ ఆండాళ్ అమ్మవారి కి పంచామృతములతో అభిషేక కార్యక్రమం నిర్వహించారు. అలాగే విచ్చేసిన భక్తులందరికీ అన్న సమారాధన కార్యక్రమం కూడా ఏర్పాటు చేసినట్లు కార్యనిర్వాహణాధికారి కందుల వేణుగోపాల్ రావు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ స్వామివారి దేవస్థానం నందు నిర్వహించబడే వార్షిక ధనుర్మాస మహోత్సవములలో గుడివాడ పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు పాల్గొని శ్రీ స్వామి వారిని దర్శించుకుని కృపకు పాత్రులు కాగలరని.. అలాగే జనవరి 10వ తేదీన ముక్కోటి ఏకాదశి వైకుంఠ ఉత్తర ద్వార దర్శనం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామి వారిని దర్శించుకుని పాప ప్రక్షాళన గావించుకోనగలరని కోరారు.

# ఎల్ సి ఆఫ్ గుడివాడ ప్రగతి వారీ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపు..



**గుడివాడ,డిసెంబర్ 13 (వార్తాప్రభ) :** ఎల్ సి ఆఫ్ గుడివాడ ప్రగతి వారీ ఆధ్వర్యంలో.. శుక్రవారం నందివాడ గ్రామంలోని కొండపల్లి వారి కళ్యాణ మండపం నందు స్వర్గీయ చిదరబోయిన వెంకటేశ్వరరావు నాగరత్నం దంపతుల జ్ఞాపకార్థం కుమారుడు సీతయ్య ఆర్థిక సహాయంతో పిన్నమనేని సిద్దార్థ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్ హాస్పిటల్ సౌజన్యంతో మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపు నందు బీపీ, షుగర్, ఈసీజీ, మరియు గుండె సంబంధిత పరీక్షలు, కీళ్ల సంబంధిత పరీక్షలు, మహిళలకు సంబంధించిన సాధారణ వ్యాధులు, చిన్నపిల్లలకు సంబంధించిన సాధారణ వ్యాధులు అలాగే కంటికి సంబంధించిన పరీక్షలు నిర్వహించి ఉచితంగా కళ్ళజోళ్ళు కూడా అందజేశారు. ఈ క్యాంపు నందు సుమారు రెండు వందల మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నల్లారి శేషగిరిరావు, సెక్రటరీ అనే నవీన్, మల్లంపల్లి వెంకట్రావు, సనక సుబ్బారావు, డాక్టర్స్, నర్సు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కొత్త సాంకేతికలు మీద అవగాహనా సదస్సు



**గుడివాడ,డిసెంబర్ 13 (వార్తాప్రభ) :** స్థానిక అక్కినేని నాగేశ్వర రావు కళాశాలలో ఎం.సి.ఎ. డిపార్టుమెంటు ఆధ్వర్యంలో కొత్త సాంకేతికాలు అనే అంశం మీద అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిధి ఉపన్యాసకులుగా ఆస్ట్రేలియాలో ప్రముఖ సాఫ్ట్ వేర్ కంపెనీలో టెక్ లీడ్ గా పని చేస్తున్న జి. శ్రీనివాస్, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ విద్యార్థి దశనుంచే సమయ నిర్వహణ అవలంబించు కోవాలని మరియు కమ్యూనికేషన్ నైపుణ్యాలను మెరుగు పరుచుకోవాలని తెలియ పరిచారు. అలాగే నేటి పోటీ ప్రపంచములో రాణించాలంటే కొత్త సాంకేతికాలైన కృతిమ మేధస్సు, డేటా సైన్సు, డేటా అనలిటిక్స్, బ్లాక్ చైన్ టెక్నాలజీ, ఇంటర్నెట్ అఫ్ థింగ్స్, మెషిన్ లేర్నింగ్ ప్రస్తుత కాలములో చాలా ప్రాముఖ్యత కలిగినవని, కనుక విద్యార్థులు వీటిలో నైపుణ్య సాధించడం వలన దేశ, విదేశాలలో చక్కటి ఉద్యోగ అవకాశాలు వున్నాయని ఆయన తెలియజేసారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్. కుమార్, కళాశాల ప్రెసిడెంట్ ఎల్.ఆర్.కె. ప్రసాద్, కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ కె.ఎస్. అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి బి.ఎస్.ఎస్. పద్మజ, ఎం.సి.ఎ. డిపార్టుమెంటు విభాగాధిపతి శ్రీమతి సిహెచ్. మల్లిక, ఎం.సి.ఎ. అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని జి. శ్రీనివాస్‌ని ఘనంగా సత్కరించారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ వారిచే 30వేల విలువైన ఉచిత దంత వైద్య సేవలు..



**గుడివాడ,డిసెంబర్ 13 (వార్తాప్రభ) :** శుక్రవారం రొ. డా॥ ఎమ్.అనుదీప్ 'గుడివాడ డెంటల్ హాస్పిటల్' లో, ఇటీవల ప్రణవాశ్రమంలో గుడివాడ రోటరీ క్లబ్ నిర్వహించిన దంత పరీక్షా శిబిరంలో గుర్తించబడి.. అత్యవసర దంత వైద్యము అవసరమైన 11మంది విద్యార్థులలో ఐదుగురికి రొ. డా॥ మలిరెడ్డి రవి కుమార్ రెడ్డి చే వైద్యము చేయించగా, మిగిలిన ఆరుగురు విద్యార్థులకు డా॥ ఎం.అనుదీప్ చే సంపూర్ణ మరియు అధునాతన వైద్యం చేయించడమైనది. ఈ సందర్భంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు టి.ఎన్.రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులకు సుమారు రు.30,000లు విలువైన వైద్యాన్ని ఉచితంగా అందించడానికి ముందుకు వచ్చిన రొ. డా॥ఎమ్.అనుదీప్ ని అభినందించారు. అలాగే విద్యార్థులకు వైద్యం చేయించడానికి అనుమతిచ్చిన ప్రణవాశ్రమ స్వామీజీ శ్రీశ్రీశ్రీ స్థైర్య చైతన్యానంద సరస్వతి వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి జి.కిరణ్ బాబు, ట్రెజరర్ నరహరిశెట్టి ప్రసాద్, పాస్ట్ ప్రెసిడెంట్స్ పొన్నూరు రామకృష్ణ, ఎం.రమణమూర్తి, సభ్యులు ఎ.జె.ప్రసాద్, ఎ.ఎస్.వి.ఎన్. మారుతి కుమార్, ఎన్.వరప్రసాద్, బి.జ్యోతీశ్వరరావు, విద్యార్థులు, హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆహుతులను అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

**● రాష్ట్రంలోని విభిన్న సంస్కృతులను ప్రతిబంబించేలా ప్రదర్శనలు ● కళాకారుల ప్రదర్శనలతో పులకించిన విజయవాడ ● చిన్నారుల నృత్యాలతో తన్మయం చెందిన వీక్షకులు ● ఆకట్టుకున్న ప్రదర్శనలు ● కడుపుబ్బ నవ్వించిన స్కిట్స్, మిమిక్రీ ప్రదర్శనలు**





**విజయవాడ,డిసెంబర్ 13 (వార్తాప్రభ) :** స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ మహోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో విజయవాడ నడిబొడ్డున ఉన్న ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియం ఆవరణలో ఏర్పాటు చేసిన స్వర్ణాంధ్ర 2047 విజన్ శుక్రవారం అంగరంగవైభవంగా జరిగింది. రాష్ట్రంలోని నలుమూలల నుంచి వేల సంఖ్యలో ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భాంగా సభా కార్యక్రమానికి ముందుగా వీక్షకులను ఉత్సాహపరచడానికి రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కళకారులు ప్రదర్శించిన ప్రదర్శనలు వీక్షకుల మనస్సులను దోచాయి. గణేష్ వందనం కూచిపూడి నృత్యంతో ప్రారంభమైన సాంస్కృతిక ప్రదర్శనలు దాదాపు 2గంటలకు పైగా సాగాయి. రమణ, రాజేష్ ల బృందం రూపొందించి ఆలపించన విజన్ 2047పై పాటలు ఆకట్టుకున్నాయి. అలాగే వ్యవసాయం థీమ్ తో పది మంది కూచిపూడి నృత్య కళాకారులు చేసిన కూచిపూడి నృత్యం ప్రేక్షకులను అలరించింది. ఇక పేదరికంపై 12 మంది బృంద సభ్యులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యం వీక్షకులను అలరించింది. ఇక మిమిక్రీ బాబూరావు చేసిన మిమిక్రీకి ఆహుతుల చప్పట్లతో ప్రాంగణం మార్మోగిపోయింది. ఏసు ప్రసాద్ బృందం చేసిన గరగలు జానపద కళా రూపం ఆకట్టుకుంది. రాజీవ్ బృందం డప్పులతో చేసిన కళా ప్రదర్శన విశేష మన్ననలు పొందింది. అటుపై స్వచ్చాంధ్ర థీమ్ తో 12 మంది బృంద సభ్యులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యం అలరించింది. హరిబాబు బృందం ప్రదర్శించిన హాస్యవల్లరి కార్యక్రమం నవ్వులు పూ-యించింది. శ్రీదేవీ బృందం ప్రదర్శించిన బుర్రకథ ఆకట్టుకుంది. అలాగే సత్యరాజు బృందం ప్రదర్శించిన తప్పుటగుళ్లు కళారూపం మన ప్రాచీన సాంప్రదాయాన్ని గుర్తు చేసింది. హంసధ్వని కూచిపూడి నృత్యాలయ, ఎనికేపాడుకు చెందిన విజ్ఞాన విహార హై స్కూల్ చిన్నారులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక నృత్యాలు వీక్షకులను తన్మయత్మానికి గురిచేశాయి. దాదాపు రెండు గంటలు సాగిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతలను ఆకట్టుకున్నాయి. కళాకారులు, చిన్నారులు ప్రదర్శనలు కార్యక్రమానికి హైలెట్ గా నిలిచాయి.

# కాజీపేటలో ఇంటిగ్రేటెడ్ కోచ్ ఫ్యాక్టరీ నెలకొల్పండి..

**● రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి**

(మొదటిపేజీ తరువాయి)

సారవంతమైన భూములు, చెరకు పరిశ్రమలు, గ్రానైట్ పరిశ్రమలు, సైబరియన్ వలస పక్షుల కేంద్రం, భారతదేశంలోని అతి పెద్ద బౌద్ధ స్తూపం, పాలేరు రిక్రియేషన్ ప్రాంతాల మీదుగా ఉన్నాయని సీఎం తెలిపారు. పాలేరు శాసనసభ నియోజకవర్గంలోని ఈ ప్రాంతంలో భూముల ధరలు భారీగా ఉన్నాయని, అత్యధికులు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు చెందిన రైతులేనని సీఎం వివరించారు. ఇక్కడ విలువైన భూముల సేకరణ రైల్వే శాఖకు భారంగా మారుతుందని.. ఆ ప్రతిపాదిత మార్గాలను మార్చి డోర్నకల్ నుంచి వెన్నారం-మన్నెగూడెం-అబ్బాయిపాలెం-మరిపెడ మీదుగా మోతె వరకు రైల్వే లైన్లను మార్చాలని సీఎం కోరారు. ఈ ప్రాంతాలు పూర్తిగా వెనుకబడి ఉన్నాయని.. రైలు మార్గాలు కూడా లేవని తెలిపారు. పైగా గతంలోని మార్గాలతో పోలిస్తే 19 కి.మీ. దూరం తగ్గుతుందని సీఎం వివరించారు. ఈ రెండు మార్గాల అలైన్‌మెంట్‌ను పునఃపరిశీలించాలని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి వెంట ఎంపీలు డాక్టర్ కడియం కావ్య, డాక్టర్ మల్లు రవి, కుందూరు రఘువీర్ రెడ్డి, సురేశ్ షెట్కార్, గడ్డం వంశీకృష్ణ, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎం.అనిల్ కుమార్ యాదవ్ ఉన్నారు.

# ఆల్ ది బెస్ట్.. పరీక్షలంటే భయమొద్దు..

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ సహకారం వల్లే తాము గౌరవ ముఖ్యమంత్రి ప్రారంభించిన విజన్ డాక్యుమెంట్ 2047 కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు. పాఠశాల స్థాయి నుంచే నైపుణ్యం, మానవ వనరుల అభివృద్ధిపై ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చేలా విజన్ డాక్యుమెంట్ రూపొందించడం భవిష్యత్‌లో తమకు ఉపయుక్తంగా ఉంటుందన్నారు. సంధ్య, భవ్యశ్రీ వెంట పాఠశాల ఫస్ట్ అసిస్టెంట్ సూరపనేని రవి ప్రసాద్, ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు పి.నాగేశ్వరరావు, సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయుడు సుబ్బారావు ఉన్నారు.



గుడివాడ -గౌరీ శంకర పురంలో వేంచేసిన శ్రీ గౌరీ శంకర్ స్వామి వారి దేవస్థానం నందు భక్తులచే సమర్పించబడిన కానుకలు, మ్రొక్కుబడులు హుండీలను దేవాదాయ శాఖ తనిఖీదారు వి సుధాకర్ సమక్షంలో మరియు కార్యనిర్వహణాధికారి మరియు భక్తుల ఆధ్వర్యంలో తెరచి లెక్కించగా సుమారు మూడు నెలల 20 రోజులు కాలం నాకు గాను ఉపాలయములతో కలిపి 3,82,163/- రూపాయలు ఆదాయంగా వచ్చినట్లు కార్యనిర్వాహణాధికారి కందుల వేణుగోపాలరావు ఒక ప్రకటనలో తెలియజేసినారు.
-గుడివాడ,డిసెంబర్ 13 (వార్తాప్రభ) :

# కృష్ణాజిల్లా గ్రంధాలయ సంస్థ ఉద్యోగుల సంఘం అధ్యక్ష/ కార్యదర్శులు గా బీరం వెంకటరమణ, కొక్కిర గడ్డ రాంబాబు లు ఏకగ్రీవ ఎన్నిక..





**గుడివాడ,డిసెంబర్ 13 (వార్తాప్రభ) :** శుక్రవారం ఉమ్మడి కృష్ణ జిల్లా గ్రంధాలయ సంస్థ ల.ఉద్యోగుల సంఘం (పర్మినెంట్ / ఔట్సోర్సింగ్) యొక్క ఎన్నికలు విజయవాడ లో ని ఠాగూర్ మెమోరియల్ గ్రంధాలయం నందు నిర్వహించారు. ఈ ఎన్నికకు ఎన్నికల అధికారులు గా ఆంధ్రప్రదేశ్ జిల్లా గ్రంధాలయ సంస్థల ఉద్యోగుల సంఘం యొక్క రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి కమ్మన్న, మరియు సహాయ కార్యదర్శి హెచ్ శ్రీనివాసులు వ్యవహరించారు. ఈ ఎన్నిక యందు గుడివాడ గ్రేడ్ 1 గ్రంధాలయాధికారి బీరం వెంకటరమణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమం నందు జిల్లా లోని రెగ్యులర్/ ఔట్సోర్స్ ఉద్యోగులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా నూతన అధ్యక్షులు గా ఎన్నికైనా బీరం వెంకటరమణ అధ్యక్షతన జరిగిన సమావేశం నకు ముఖ్య అతిథులు గా కృష్ణా జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి వేములపల్లి. రవికుమార్, రాష్ట్ర అధ్యక్షులు కళ్ళే పల్లి మధు-సూదనరాజు, కంచెర్ల నాగరాజు, ఉద్యోగుల సొసైటీ అధ్యక్షులు బి. విజయకుమార్, సంస్థ కార్యాలయం ఐ ,వి వి రామారావు, పెన్షనర్ల అసోసియేషన్ అధ్యక్షులు బోడుస్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థ కార్యదర్శి వి.రవి కుమార్ మాట్లాడుతూ ఉద్యోగులు అందరు ఐకమత్యముగా ఉండి సమస్యల సాధనకు కృషి చెయ్యాలని కోరారు. కెఎమ్మెస్ రాజు మాట్లాడుతూ ఉద్యోగుల ప్రధాన సమస్యలైన 010, ఔటసోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం కొరకు కృషి చేస్తామని తెలిపారు. బి. విజయ్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగ సంఘాలు జేఏసీ గా ఏర్పడి సమస్యల సాధనకు కృషి చేయాలని హితావు పలికారు. చివరగా జిల్లా అధ్యక్షులు గా ఎన్నికైన బీరం వెంకటరమణ ను సంస్థ కార్యదర్శి.. వారిని నాయకులను ఘనంగా సన్మానించారు.

**ఉమ్మడి కృష్ణాజిల్లా గ్రంధాలయ సంస్థల ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం :** సంఘం జిల్లా అధ్యక్షులు బీరం వెంకటరమణ, ప్రధాన కార్యదర్శిగా కె రాంబాబు, గౌరవ అధ్యక్షులు కల్లేపల్లి మధుసూదన్ రాజు, అసోసియేట్ అధ్యక్షులు ఐ వి వి రామారావు, స్టేట్ డెలిగేటుగా కె నాగరాజు, ట్రెజరర్ గా డి నాగ రవి, వైస్ ప్రెసిడెంట్ లు పి. సంపత్ కుమార్, షేక్ కాలేషా, పి. సుబ్బారావు, మహిళా అధ్యక్షురాలు శ్రీమతి బి రమణి, జాయింట్ సెక్రటరీలు సుంకర. నాగేశ్వరరావు, ధరావతు నాగేశ్వరరావు, శ్రీమతి విజయకృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీలు దాసి రమేష్, శ్రీమతి జె శ్రీలత, మహిళా కార్యదర్శులు శ్రీమతి వై. ధనలక్ష్మి, శ్రీమతి కె. కృష్ణకుమారి, ఇ సీ మెంబర్స్ డి. సుబ్రమణ్యేశ్వర రావు, ఐ. చంద్ర శేఖర్ రావు, శివకుమార్ రెడ్డి, శ్రీమతి పి. భాను లు..

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188